సంపుటం 18 సంచిక 98

రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

13—4—1960 హైద్రాబాద్ బుధవారం

సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

8 పేజీలు 7 నయాపైసలు

చైనాతో ఒప్పందం ప్రమాదకరమైనది

ఖాట్మండు, ఏప్రిల్ 12

చైనా-నేపాల్ సరిహద్దువివాదమై ఉభయదేశాలమధ్య యిటీవల కుదిరిన ఒప్పందం చాలా ప్రమాదకరమైనదనీ, అది ఖాట్మండుకు కూడా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందనీ నేపాల్ మాజీప్రధాని శ్రీ ఎం.పి. కొయిరాలా అన్నారు. దురాక్రమణకు వ్యతిరేకంగా ఒప్పందం కుదుర్చుకోవాలనే చైనాసూచనను నేపాల్ నిరాకరించాలని ఆయనన్నారు బహుశా ప్రస్తుతప్రధానికి ఆఒప్పందంలోని చిక్కులేమిటో తెలిసిఉండవనిఆయనన్నారు.

101246

రక్షణశాఖ ఆడిట్ నివేదికలోని అవకతవకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: 1960 నాటి రక్షణశాఖ ఆడిట్ నివేదికలోని "అసాధారణ అంశాల" విషయమై 25 గురు కాంగ్రెసు ఎం.పి లు ప్రధాని నెహ్రూకు ఒకలేఖవ్రాస్తూ ఆవిషయమై చర్చించడానికి రేపు ఇంటర్వ్యూ యివ్వాలనికోరారు. ప్రతిపక్షసభ్యులు యీఅంశాన్ని పార్లమెంటుముందుకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంటుకు సమర్పించబడిన రక్షణశాఖ ఆడిటునివేదిక కేవలం ఆరోపణల రూపంలో ఉందనీ, అందులో ఒకవైపు వాదమే ఉన్నదనీ రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు రాజ్యసభలో ప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు.

నిరక్షరాస్యత, దారిద్ర్యాల నిర్మూలనకు సమరాన్ని సాగించాలి

పోచంపాడుప్రాజెక్టు పనిత్వరలో ప్రారంభం

ద్వితీయప్రణాళిక తుదిసంవత్సరం ప్రాజెక్టుల్ని గురించి మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 12

గోదావరి నదిపై పోచంపాడు ప్రాజక్టుపని త్వరలోనే ప్రారంభమౌతుందని 'ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్-ద్వితీయ ప్రణాళిక తుది సంవత్సరం' అనే విషయంపై ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రంనుండి నేడు ప్రసంగిస్తూ ప్లానింగ్ మంత్రి శ్రీపిడతల రంగారెడ్డి అన్నారు.

శ్రీ పిడతల యింకా యిలా అన్నారు:

"సాగు పెరిగితేనే పంట పెరుగుతుంది. అధికోత్పత్తి లక్ష్యం మనసులో పెట్టుకొని ఎక్కువభూమిని సాగులోకి తేవాలనే ఉద్దేశంతో మన ప్రణాళికలలో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చాం. రెండోప్రణాళికలో వివిధ నీటి పారుదల పథకాలక్రింద సుమారుగా 11 లక్షల 78 వేల ఎకరాలు సాగులోకి తేవాలని సంకల్పించి, అందులో సగానికిపైగానే సాధించుకున్నాం. ఈలక్ష్యాన్ని పూర్తిగా చేరుకోటానికి వివిధ పథకాలు శరవేగంతో అమలుజరుగుతున్నాయి. నాగార్జున సాగర్ ఆనకట్ట పని, కాలువల పని తీరుగా సాగుతున్నాయి. తృతీయ ప్రణాళికలో కేటాయించిన రు. 32 30 కోట్లలో ఇప్పటికి రు. 27 కోట్లు ఖర్చు ఐంది. ఈచివరి సంవత్సరంలో రు. 9 కోట్లు ఖర్చుచేయాలని సంకల్పం. పోతే రైరవాతిప్పనిప్రాజెక్టుపనిఈఏడుపూర్తి అవుతుంది. అలాగే కృష్ణా బ్యారేజికి 70 గేట్లు నిర్మించే పని కూడ యీ యేడు పూర్తికావాలి. తుంగభద్ర ఎగు కాలువ ప్రధమదశ పథకం క్రింద పని జరుగుతున్నది. దీనివల్ల మైసూరు రాష్ట్రంలో 66 వేల ఎకరాలకూ, ఆంధ్రప్రదేశ్‌లో 1,19,150 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. మధ్య పెన్నా రిజర్వాయరు నిర్మాణము. ఉత్తర, దక్షిణ కాలువల త్రవ్వకం పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయి. వంశధార కూడ రెండో పంచవర్ష ప్రణాళిక పథకమే, కాని రిజర్వాయరు నిర్మాణ స్థలం విషయం ఇంకా తుది నిర్ణయం కాలేదు. ఈ విషయం సాధ్యమైనంత త్వరలో తేల్చటానికి కృషిజరుగుతున్నది. పోచంపాడు ప్రాజెక్టుపని త్వరలోనే ప్రారంభమవుతుంది. ఈ ప్రాజెక్టుకు రు 15 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది. ప్రారంభంలో దీని క్రింద 3 లక్షల 60 వేల ఎకరాలకు నీటి సరఫరా జరుగుతుంది. ఆనకట్ట స్థలం వద్దకు రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. సిబ్బందికి, కార్మికులకూ వసతి గృహాలు, ఆఫీసులు, వర్కుషాపులు భవనాలు నిర్మింపబడుతున్నవి. పోతే ఆదిలాబాద్ జిల్లాలో కడం ఆనకట్ట మరమ్మతు పనులు 1961జూన్ నాటికి పూర్తి కావచ్చు. రాజోలి బండ్ ప్రాజెక్టుక్రింద 66 వ. మైలు లవరకు పని పూర్తిఐంది. కాలువ త్రవ్వకంతో సహా మిగిలిన పని యాపత్తు 1961 మార్చినాటికి పూర్తి అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కాలువ క్రింద ఆయకట్టు స్థిరీకరణ కూడ జరుగుతుంది. చాలా మధ్యరకం ప్రాజెక్టులు కూడా నిర్మాణంలో వున్నాయి, కర్నూలు, కడప కాలువ అభివృద్ధి కార్యక్రమం అనుకున్నట్టుగా పూర్తి అయింది. ఇప్పుడు కాలువలో అదనముగా మూడువేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. ప్రారంభించిన పథకాలన్నీ 1960-61 లో పూర్తి చేయబడుతవి. నాగావళి కుడి కువ పథకం వేగవతి ఆనకట్ట పథకం, సీతానగరం ఆనకట్ట, మల్లిమడుగు, కాళింగి రిజర్వాయరు పథకాలు దాదాపు పూర్తి అయినట్టే. రెండో ప్రణాళిక చివరకు నారాయణపురం ఆనకట్ట, మూసీ ప్రాజెక్టు, సీరలప్రాజెక్టు పూర్తి అవుతవి పోతే ప్రభుత్వం కొత్తగా మంజూరుచేసిన మధ్యతరహా పథకాలు- తొర్రిగడ్డ పంపింగ్ పథకం, పైడిగం ప్రాజెక్టు, జుర్రేరు రిజర్వాయరు పథకం, పాలేరు విట్రిగుంట సప్లయి కాలువ, హైద్రాబాదు జిల్లాలో జల్‌పల్లి, లక్నాపూర్ ప్రాజెక్టులు, ఆదిలాబాదు జిల్లాలో స్వర్ణప్రాజెక్టు. అంచనాలు పరిశీలనలో వున్న పథకాలు- శ్రీకాకుళం జిల్లాలోని ఒట్టిగడ్డ ప్రాజెక్టు, ఘంటావారి కొత్తగూడెం వద్ద కొండవనదిమీద రిజర్వాయరు, చిత్తూరు జిల్లాలో కళ్యాణి రిజర్వాయరు పథకం, బాహుదా రిజర్వాయరు పథకం- స్వర్ణముఖ కుడికాల్వ, వరాహ రిజర్వాయరు పథకాలు మాత్రం సమగ్ర పరిశీలన స్థాయిలో ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో దెంకాడ ఆనకట్ట పథకం పని ప్రారంభమై జరుగుతున్నది. నెల్లూరు జిల్లా కనుపూరు కాలువ విషయంలో అవసరమైన ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నారు.

భవనేశ్వరం వద్ద గోదావరి ఆనకట్టతలు పులను 8 అడుగులనుండి 6 అడుగుల ఎత్తుకు పెంచే విషయం ఇటీవల కొంతకాలముగా ఆలోచనలో ఉన్నది. రు. 2.72 కోట్ల ఖర్చుతో 6 అడుగుల గేట్లు ఏర్పాటు చేయటానికి అంచనా సిద్ధం చేయబడింది. దీనివల్ల అదనముగా మొదటి పంటకు సుమారు లక్ష ఎకరాలకు, రెండవ పంటకు 60 వేల ఎకరాలకూ నీటి సౌకర్యం లభిస్తుంది.

ఈమధ్యతరహా పథకాలు రెండో పంచవర్ష ప్రణాళికకాలంలో పూర్తి కావు. రు. 538 లక్షల ఖర్చుకాగల పథకాలవని మూడవప్రణాళిక కాలానికి మిగిలిఉంటుంది.

విద్యుచ్ఛక్తి పథకాలు

1960-61 సంవత్సరంలో ప్రణాళికలోని విద్యుత్పథకాలకు రు. 859.84 లక్షలఖర్చు కేటాయించబడింది. వీటిలో ప్రధానమైనది ఒకటి ఎగువ సీలేరు పథకం. ప్రథమదశలో ఒక్కొక్కటి 60 వేల కిలోవాట్ల శక్తిగల ఉత్పాదక యంత్రాలు రెంటిని నదిఎగువభాగంలో ఏర్పాటుచేయాలనిసంకల్పం. ఈపథకం సమగ్రపరిశీలన పూర్తి అయింది. 1960-61 సంవత్సరానికి జరిగిన కేటాయింపు రు. 92.45 లక్షల మొత్తము గుంటవాడవద్ద ఆనకట్ట నిర్మాణానికీ, మట్టికట్టల నిర్మాణానికీ, వసతి సౌకర్యాలకూ వెచ్చించబడుతుంది1960-61 సం॥లో సుమారు వంద గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

శ్రీశైలంజలవిద్యుత్పథకంమూడో ప్రణాళికలో చేర్చాలని సంకల్పం. రోడ్లు, వసతిసౌకర్యాలకుగాను యీ పథకంక్రింద రు. 15 లక్షలు కేటాయించారు. రెండోప్రణాళిక తుదిసంవత్సరంలో దిగువ సీలేరు, శ్రీకాకుళం, తుంగభద్ర ఎగువకాలువ విద్యుత్పథకాలు, కుంతల విద్యుత్పథకం గురించి పరిశోధనలుపూర్తిఅవుతవి. తెలంగాణా ప్రాంతానికి ఉపకరించే సమగ్రమైన విద్యుత్పథకంకూడా పరిశీలిస్తున్నారు రామగుండం థర్మల్ స్టేషను,నగరంలో విద్యుచ్ఛక్తి సప్లయి పద్ధతుల పునర్నిర్మాణం,నిజాంసాగర్ జలవిద్యుత్పథకం ఇందులోచేరివున్నవి. తెలంగాణాఅంతటికీ కలిపి ఒకగ్రేడ్ ఏర్పాటు,హైద్రాబాదు-విజయవాడలమధ్య విద్యున్మార్గం, హైద్రాబాదులో విద్యుచ్ఛక్తి సప్లయి అభివృద్ధి మొదలగు సౌకర్యాలు యీపథకంద్వారా సమకూరగలవు. అలాగే దేవనూరు జలవిద్యు

[చివరపేజీ చూడుడు]

భూజయంతి సప్తాహాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

పోచంపల్లి యాత్రాస్థలంగా ప్రజల్ని ఆకర్షిస్తున్నదనివివరణ

పోచంపల్లి, ఏప్రిల్ 12

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ భూదానోద్యమ దశమ వార్షికోత్సవ సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ పోచంపల్లి ప్రజలకు యాత్రాస్థలమైనదన్నారు. పదేండ్లక్రితం యిక్కడే ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని ప్రారంభించారు.

ముఖ్యమంత్రి ప్రభుత్వఖర్చుతో నిర్మించబడిన 40 ఇండ్లతో కూడిన హరిజన కాలనీప్రారంభోత్సవంకూడ చేశారు.

భూదానోద్యమం యావత్ప్రపంచ దృష్టిని ఆకర్షించినదని ముఖ్యమంత్రి అన్నారు. అనేకదేశాల ప్రభుత్వాలు శ్రద్ధగా యీఉద్యమాన్ని పరిశీలిస్తున్నవి. చరిత్రసృష్టించబడినయీ గ్రామ ప్రజలపైగురుతరబాధ్యతఉంది.

బీద హరిజనులకుఇండ్లస్థలాలనివ్వాలని భూస్వాములకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

ఈసమస్య చాలపెద్దది. ప్రభుత్వమే దీన్ని చేపట్టాలంటే అనేక కోట్ల రూపాయిలవసరమని ముఖ్యమంత్రిఅన్నారు. దారిద్ర్యం నిరక్షరాస్యతలతో పోరాటం సాగించాలని ప్రజల్ని కోరారు.

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావినారాయణరెడ్డి జాతీయ ప్రధమంగా భూదానముచేసిన శ్రీ వి. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ యీ ఉద్యమాన్ని ఉద్దీపింపజేసినందుకు ఆచార్య వినోబాభావేను అభినందించారు.

ఇప్పటికి 2 లక్షల ఎకరాల భూమి సేకరించబడింది. (ఈ వివరాలు 2వ పేజీలో) అంతకుముందు ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సంఘ కార్యదర్శి శ్రీ సి. వి. చారి ముఖ్యమంత్రికి స్వాగతము చెబుతూ సప్తాహ వివరాల్ని తెలియజేశారు. గ్రామములోని ప్రముఖ సర్వోదయ కార్యకర్త శ్రీ సిద్ధేశ్వర్జీ వందన సమర్పణము గావించారు.

బాలుని అపహరించ రిక్షావాని విఫలయత్నం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

చిన్న పిల్లలు ప్రత్యేకముగా ఎక్కి వెళ్ళడానికి సైకిల్ రిక్షాలు క్షేమకరము కావని వివిధ వార్తలవలన స్పష్టపడుతున్నది.

మొన్ననే జరిగిన ఒక సంఘటనలో దంత వైద్యుడు డా॥ వి. ఆర్. మేహ్రో ఎనిమిదేండ్ల కుమారుడు జితేందర్ మెహ్రో బర్కత్ పూరలోని తమ యింటినుండి ఆల్-ఇంట్స్ హైస్కూలుకు రిక్షా మాట్లాడుకొని ఎక్కి కూర్చోగా రిక్షావాడు సికింద్రాబాదు మారేడ్‌పల్లి తీసుకొని పోయాడు. అప్పటికి తాను పాఠశాలకు రాలేదని గ్రహించి ఆబాలుడు ఏడ్పు ప్రారంభించగా రిక్షావాడు అతనిని దించి పరారి అయినాడు. పోలీసులకు చెప్పగా అంతలో డా॥ మెహ్రో వచ్చి తన కుమారుని హైద్రాబాదు తీసుకొని వచ్చారు. ఆ బాలుని అపహరించ గోరిన ఆరిక్షావాని కొరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (ఎ.ఎన్.ఎస్)

నేడే చౌఎన్‌లై ప్రయాణం

బర్మా- ఇండియా- నేపాల్‌లలో పర్యటనకు

పెకింగ్, ఏప్రిల్ 12

చైనా ప్రధాని చౌఎన్‌లై రేపిక్కడ బయలుదేరి బర్మాలో పర్యటించి ఆత్తరువాత న్యూఢిల్లీ వెళ్ళి నెహ్రూతో చర్చలు జరుపుతారని యిక్కడ ప్రకటించబడింది.

చైనావిదేశాంగమంత్రి చెన్ యీతో సహాసుమారు 37మంది శివిమానాలలో బయలుదేరుతారట. న్యూఢిల్లీలో ఏప్రిల్ 19 నుండి 25 వరకూ గడిపి అక్కడినుండి నేపాల్ పర్యటనకు చౌ వెళ్ళవచ్చునట. అక్కడ మూడు రోజులుంటారు.

నెహ్రూ—చౌ చర్చల ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12. ఏప్రిల్ 20న ఢిల్లీలో నెహ్రూ-చౌఎన్‌లై జరపబోయే చర్చలకు చాలా ప్రాధాన్యం ఉంటుందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

దక్షిణకొరియాలో తిరిగి ప్రదర్శనలు

సోమవారం కొట్లాట లో యిద్దరి మృతి

సియోల్ (ద. కొరియా) ఏప్రిల్ 12

నిన్న ఆరు గంటల పాటు జరిగిన కొట్లాటలలో యిద్దరు చనిపోవడము, 20 మంది గాయపడటం జరిగిన తరువాత నేడు మాసన్‌పోర్టు వద్ద మళ్ళీ ప్రదర్శనలు జరిగినవి

దక్షిణకొరియాలోని 30 వేలమంది పోలీసులూ ప్రస్తుత సింగ్మన్ రీ ప్రభుత్వాన్నికూలద్రోయడానికి ప్రయత్నం జరుగుతున్నదనే వదంతి కారణంగా అప్రమత్తులై ఉన్నారు.

విద్యార్థులు పోలీసు జీపుకు నిప్పంటించడంతో నిన్న మాసన్‌లో యీ కలతలు ప్రారంభమైనవి.

కారు ప్రమాదంలో గుమాస్తా దుర్మరణం

కలక్టర్‌కు అతని కుటుంబ సభ్యులకూ గాయాలు

నెల్లూరు, ఏప్రిల్ 12

నెల్లూరుజిల్లాకలక్టర్ శ్రీ ఎం. ఎం. బైగ్ క్యాంపు గుమస్తా శ్రీ ఎన్. లక్ష్మీకాంతం కారు ప్రమాదంలో నేటి తెల్లవారుజామునమరణించాడు.

శ్రీ బైగ్, అతని భార్య, ఇద్దరు కుమార్తెలు, చప్రాసీ, డ్రైవరు గుమాస్తా హైద్రాబాద్‌నుండి కారులో నెల్లూరు వెడుతుండగా ఇక్కడికి 18 మైళ్ళదూరంలోగల కడమూరలో జరిగిన యీ ప్రమాదంలో మిగిలిన వారంతాగాయపడినారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ బైగ్ జిల్లాకలక్టర్ల సమావేశములో పాల్గొని తిరిగి వస్తుండగా యీ ప్రమాదము జరిగింది.

కాంబోడియా ప్రధాని నరోదం రాజీనామా

ఫ్నాంపెన్, ఏప్రిల్ 12

కంబోడియా ప్రధాని ప్రిన్స్ నరోదంసిహనౌక్ ఎన్నికైన రిజెన్సీ కౌన్సిల్‌కు తన రాజీనామాను సమర్పించారు

రాజు నరోదం సుగమృతి మృతి వలన రిజెన్సీ కౌన్సిల్ గత వారంలో ఎన్నుకోబడింది.

సంజీవయ్యకు గుంటూరులో సన్మానం

గుంటూరు, ఏప్రిల్ 12

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు గతరాత్రి యిక్కడ అనేక సంస్థలు ఘనమైన సన్మానంచేసి సన్మాన పత్రాల్ని సమర్పించినవి. ముఖ్యమంత్రి సమాధానమిస్తూ దేశములో ప్రజాస్వామ్యరాజ్యస్థాపనకు ప్రతిపౌరుడూ తన శక్తికొలది కృషి చేయాలన్నారు.

స్వామి సీతారాంకు గౌరవార్థం

ఏప్రిల్ 9 న చనిపోయిన స్వామీ సీతారాం మృతికి గతరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో జోహార్లు అర్పించబడినవి. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యతోసహా అనేకమంది స్వర్గీయుని సేవానిరతిని ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

గుంటూరు బార్ అసోసియేషన్ స్వామీసీతారాం మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ఒక తీర్మానం చేసింది.

ఇటలీ ప్రభుత్వ రాజీనామా నిర్ణయం

రోం, ఏప్రిల్ 12

ప్రధానిఫెర్నాండోతంబ్రోని నాయకత్వంలో గల ఇటలీ ప్రభుత్వం నేడు సమావేశమై రాజీనామా యివ్వాలని నిర్ణయించుకొన్నది.

సమావేశానంతరం ప్రధాని ఫెర్నాండో తంబ్రోని రిపబ్లిక్ అధ్యక్షుడు గిరోన్నిగ్రోంగివద్దకువెళ్ళి రాజీనామాను సమర్పించారు. మంత్రులలో ఒకరు యీనిర్ణయాన్ని పార్లమెంటుకు తెలిపారు.

ఇటలీక్రిస్టియన్ డెమోక్రాట్ పార్టీ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై కొత్తగా ఏర్పడిన ఫెర్నాండో ప్రభుత్వం రాజీనామా యివ్వాలని కోరింది.

ప్రభుత్వం డెమోక్రట్ల బలంతోనే ఏర్పడింది.

పత్రికలకు పేజీలనుబట్టి ధరలు

ప్రభుత్వ ప్రతిపాదన వారంలోనే ప్రకటించ బడవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వార్తాపత్రికలకు పేజీలనుబట్టి ధరలు నిర్ణయించే ప్రభుత్వ ప్రతిపాదన న్యాయశాఖతో సంప్రతించి తయారు చేస్తున్నామనీ అది యీవారములోనే సభముందుంచబడ వచ్చునని సమాచారమంత్రి డా॥ బి. వి. కేస్కార్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఆప్రతిపాదనను చట్ట ప్రకారము వార్తాపత్రికలు, సంఘాలఅభిప్రాయాలకు పంపుతామన్నారు.

బానిసప్రజల విముక్తికి దీక్షాధారణ

టిబెట్ సమస్య విజయవంతంగా ముగింపు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 12

టిబెట్ సమస్యపైనను వలసతత్వానికి వ్యతిరేకంగానను ఢిల్లీలో జరిగిన ఆఫ్రికా ఆసియా సదస్సులో స్వేచ్ఛాకాముక దేశాలు టిబెటుకు స్వయంనిర్ణయాధికారాన్ని తెప్పించిపెట్టడంలోతోడ్పడాలని టిబెటులోజరుగుతున్న ప్రజాహత్యాకాండను నిరోధించి సమితి అక్కడ మానవస్వతాల రక్షణకుతగుచర్యలు తీసుకొనాలని కోరినది

ఆసియా ఆఫ్రికా దేశాలలో వలసతత్వాన్ని జాతివెలి విధానాన్ని విమర్శిస్తూ బానిసప్రజల స్వేచ్ఛాసమపార్జనకై కృషిచేయుటకు ఈసదస్సు దీక్షాకంకణాన్ని ధరించినది. ఆసియా ఆఫ్రికారాజ్యాలు సంఘటితత్వాన్ని ఆశించి తమలోని వివాదాల శాంతియుతంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరినది.

దక్షిణాఫ్రికాలో ఈమధ్య యూనియన్ ప్రభుత్వం ఆఫ్రికనుల క్రూరంగా చిత్రవధచేస్తుండటంపై ఈసదస్సు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఆప్రభుత్వం అనుసరిస్తున్న జాతివెలివిధానం పూర్తిప్రపంచానికే పెద్ద ముప్పును సృష్టించి శాంతికి భంగం కలిగించేదిగా ఉన్నదని అభిప్రాయపడినది. దక్షిణాఫ్రికా ప్రభుత్వ హింసాకాండను జాతివిచక్షణా విధానాన్ని నిరోధించుటకు సంయుక్త రాజ్యసమితి సత్వరమే చర్యతీసుకోవాలని అభ్యర్థించినది.

దక్షిణాఫ్రికా ప్రధాని హత్యకు ప్రయత్నించిన వ్యక్తి

ఇప్పట్లో కోర్టువిచారణ జరుగదట

కేప్‌టౌన్, ఏప్రిల్ 12

దక్షిణాఫ్రికా ప్రధానిపై రివాల్వర్‌ను ప్రయోగించిన రైతు డేవిడ్ ప్రాట్ ప్రస్తుతం కోర్టు విచారణకు పెట్టబడదని అత్యవసరనిబంధనలక్రింద డిటెన్షన్‌లో ఉంచబడగలడని ఇకముందు ఈ హంతకునిపేరుపెట్టి కోర్టు తదితర వ్యవహారాలలో పిలువడము జరుగదని నిన్నరాత్రి ప్రచురింపబడినది.

మ్యాక్మిలన్‌తో కృపలానీ చర్చలు

లండన్, ఏప్రిల్ 12

భారత ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ ఆయన సతీమణి శ్రీమతి సుచేతా కృపలానీ నేడు బ్రిటన్ ప్రధాని మాక్మిలన్‌ను కలుసుకొని మాట్లాడారు. కామన్వెల్తు వ్యవహారాల మంత్రి అల్ పోర్టు వారి గౌరవార్థం విందు చేశారు. వారు రేపు న్యూయార్క్ వెడుతున్నారు.

ఉన్నతాధికార్ల ఇండ్లలో దొంగతనాలు

నీలంచంద్రయ్యకు జైలుశిక్షవిధింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

నగరపోలీసు కమిషనర్ శ్రీ వి ఎస్. కళ్యాణరావు ఇంట దొంగతనం చేసిన నీలం చంద్రయ్య అనే వరంగల్ వాసికి మూడవనగర మెజిస్ట్రేటు శ్రీ ఆగారెడ్డి నేడు 8 మాసాలజైలు శిక్షవిధించారు.

ఇతనికి నగరంలోని వివిధక్రిమినల్ కోర్టులు రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికార్ల ఇండ్లలో దొంగతనాలు చేసినందుకు లోగడ 8సార్లు శిక్షలువిధించినవి.

నీలం చంద్రయ్య చదువుకు స్వస్తి చెప్పినతరువాత నగరంలోనిఉన్నతాధికార్ల ఇంట దొంగతనాలు చేస్తూపోలీసుల కంటబడకుండా తప్పించుకుంటూ వచ్చాడు. లోగడ ప్లానింగ్ శాఖకార్యదర్శి సి. నరసింహం, రిటైర్డుడి ఎస్ పి శ్రీ టబుల్ రెడ్డి, రిటైర్డుపోలీసుకమీషనర్ శ్రీ ఎస్.ఎస్. రెడ్డి, మహిళల హాస్టల్స్‌లో దొంగతనాలు చేశాడు.

ఇతడు ముందుగా ఇంట్లోపనివాడుగాచేరి లోతుపాతులన్నీ దొరికినతరువాత దొంగతనంచేసి డబ్బులో పరారి అవుతాడు. రు. 2,000 విలువైనదొంగసొత్తు యితనివద్ద దొరికింది.

తెలంగాణ పురపాలక సంఘాల ఎన్నికలు

ఆగస్టు 17 న పోలింగ్

హైద్రాబాద్, ఏప్రిల్ 12

తెలంగాణా ప్రాంతంలోని పురపాలక సంఘాలకు ఎన్నికలు త్వరలో జరుగుతాయి. ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమంప్రకారం 16 పురపాలక సంఘాలకు పోలింగు 17-8-1960 వ తేదీన జరుగుతుంది.

"టైప్‌రైటింగ్ ఛాంపియన్"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

టైప్‌రైటింగ్‌లో జాతీయ ఛాంపియన్ షిప్ అశోలాకుచెందిన శ్రీ డి. ఎస్. నీలాకేశులభించింది. ఆయననిమిషానికి 111.08 మాటలుకొట్టగలిగారు. అఖిలభారత షార్టుహాండ్ రైటర్స్ ఇన్‌స్టిట్యూటు యీవిషయాన్ని వెల్లడించింది.

దక్షిణాఫ్రికా కలతల వెనుక కమ్యూనిష్టు ఉద్యమం

ఉన్నదని వెర్వోర్డు ప్రకటన: భద్రతా సమితి తీర్మానం అజ్ఞతతో కూడినదని వ్యాఖ్య

లండన్, ఏప్రిల్ 12

దక్షిణాఫ్రికాలో జరిగిన కల్లోలాలవెనుక కమ్యూనిస్టు ఉద్యమం పనిచేస్తున్నదని దక్షిణాఫ్రికా ప్రధాని వెర్వోర్డు ఫిలిం తీయబడిన ఒక టెలివిజను ఇంటర్వ్యూలో చెప్పాడు. ఈ ఇంటర్వ్యూ దక్షిణాఫ్రికా ప్రధానిపై హత్యాప్రయత్నానికి ముందు ఇంగ్లండ్‌లో టెలివిజను కంపెనీ చిత్రంగా తీసి గతరాత్రి ప్రసారంచేసింది.

శనివారంనాడు గుండు దెబ్బలుతిన్న వెర్వోర్డు మొట్టమొదటి సారిగా నిన్న ద్రవరూపంలో ఆహారాన్ని తీసుకున్నాడు. ఆయన పరిస్థితి తేలికపడుతున్నప్పటికీ ఇంకా ఆయన బాధ పడుతూనేయున్నారు.

దక్షిణాఫ్రికాలో జాల వెనుక చాలపెద్దవ్యవహారాలున్నట్లు వెర్వోర్డు టెలివిజను ఇంటర్వ్యూలో చెప్పాడు. భద్రతాసమితి తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ వాషింగ్టన్‌లో చెప్పజాలనుగాని అయినా భద్రతాసమితి ఇక్కడేమిజరుగుతున్నదీ తెలియకుండా తీర్మానంచేసిందనీ యీకల్లోలం స్థానికమైనదనీ వెర్వోర్డు అన్నాడు. భద్రతాసమితి ఉద్యోగం విజ్ఞతతోకూడినది కాదనికూడ అతడు పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాలోని జనాభాలోనిఅన్నివర్గాలవారికి న్యాయం చేకూర్చాలనే మేము కావత్రయ పడుతున్నప్పటికీ ఇతరులు తమ ప్రయత్నాలను దురదృష్టవశాత్తు అపార్థం చేసుకుంటున్నారని వెర్వోర్డు అభిప్రాయం వెల్లడించాడు.

భద్రాచలంమందిరం పునరుద్ధరణ

న్యాయశాఖ కార్యదర్శి నివేదిక సమర్పణ

హైద్రాబాద్, ఏప్రిల్ 12

భద్రాచలంమందిరాన్ని సందర్శించి దాని పునరుద్ధరణకూ, అభివృద్ధికి అవసరమైన సూచనలు చేసేనిమిత్తం నియమించబడిన రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖకార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ స్వామి, శ్రీరామ నవమి సందర్భంలో దేవాలయాన్ని తనిఖీచేసి ప్రభుత్వానికి తమనివేదికను సమర్పించారు.

పౌర్ణచంద్రోదయమాత్రలు

శుక్లనష్టమును పోగొట్టి నరములకు బలమునిచ్చును

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు, ఆలమూరుపోష్టు, తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందు ముఖ్యపట్టణములలో బ్రాంచీలు మరియు జిల్లాలు గలవు

హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్, సికిందరాబాద్ బ్రాంచ్: 7-2-18, హిస్సుమ్‌గంజ్ రోడ్, పాత పోలీస్ స్టేషన్ ఎదుట.

శిఖరాగ్ర చర్చలో ఆఫ్రికా-ఆసియాలకు ప్రాతినిధ్యం

ఉండాలని గినియా రిపబ్లిక్ అధ్యక్షుని వాదన

కొనక్రీ, ఏప్రిల్ 12

పశ్చిమ ఆఫ్రికాలోని గినియా రిపబ్లిక్ అధ్యక్షులు సెకూటూరె వచ్చేనెల జరుగనున్న శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికా ఆసియా రాజ్యాలకు పాల్గొనే హక్కు కలదని అన్నారు. ఆఫ్రికా ఆసియా ప్రజాసంఘటన రెండవ మహాసభలో మాట్లాడుతూ సెకూటూరె కోట్ల ప్రజలుగల ఆఫ్రికా ఆసియా ఖండాల ప్రతినిధులకుగూడ ప్రపంచ వ్యవహారాలకు రూపురేఖల దిద్దడంలో ఎందుకు ప్రాతినిధ్యముండరాదు అని ప్రశ్నించారు. ఆఫ్రికాఆసియా రాజ్యాలకుచెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ సభ పిలిచి ప్రపంచానికి హెచ్చరికలు చేసినది అంతర్జాతీయంగా ప్రయోజనకరమైననిర్ణయాలు తీసికొనడంలోను అట్టిచర్చల్లో పాల్గొనడంలోను ఈ దేశాలకు హక్కు ఉందన్నారు.

సామ్రాజ్యవాదదోపిడి విధానాన్ని ఖండిస్తూ ప్రపంచంలో ధనికులు పేదజాతులు పీడింపబడేవారు పీడించేవారు ఉన్నంతవరకు ప్రపంచశాంతి కల్గదు అని పేర్కొన్నారు.

అమెరికా ఆర్థిక విధానంపై గోష్ఠి

(స్వ వి)

గుంటూరు, ఏప్రిల్ 12

అమెరికా పత్రికమందిరం వారు, అమెరికా ఆర్థిక విధానం మీద ఒక విజ్ఞానాత్మకమయిన గోష్ఠిని ఇటీవల ఏర్పాటుగావించారు. తత్సందర్భంలో జరిగిన సభకు ఎ. సి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ జె. బి. విలియమ్స్ అధ్యక్షత వహించారు.

అమెరికా పెట్టుబడి విధానంగూర్చి శ్రీ కె. రాజరత్నం ఎ. సి. కాలేజి, ఎకనమిక్స్ లెక్చరర్ - మాట్లాడుతూ, అమెరికాలోని పెట్టుబడి విధానం శాసనం క్రిందికి తీసికొని రాబడిందనీ, ప్రయివేటు ఆస్తిపాస్తులు అక్కడ బాగా విస్తరించి అభివృద్ధి పొందినవనీ అందుకే అక్కడి పెట్టుబడి విధానాన్ని ప్రజల పెట్టుబడి విధానమని అంటున్నారనీ, ఒకరినొకరు దోపిడి చేసికొనే పద్ధతి అక్కడలేదని కార్మికులు పైకి రావటానికి అక్కడ ఎన్నో అవకాశాలు గలవని అన్నారు.

విజయవాడ ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీకి చెందిన కామర్సులెక్చరర్ శ్రీ వై. వెంకటేశ్వర్లు, అమెరికాలోని కార్మికులు అనే అంశంమీద మాట్లాడుతూ కార్మికులకు అక్కడి అన్నిరకాల వసతులు, సౌకర్యాలు, అశేషంగా యున్నవనీ, కార్మికుల యోగక్షేమాల పెంపుదల విషయంలో అమెరికా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందనీ, అక్కడి కార్మికులు ఆయా పనులలో నిష్ణాతులయిన వారనీ, వారికిచ్చే జీతభత్యాలు వారు ఎక్కువ ఉత్పత్తిని తయారు చేస్తారనీ, స్త్రీ కార్మికులుగూడ ఆర్థికసౌభాగ్యానికి పారిశ్రామికోన్నత్యానికి ఎంతో కృషిచేస్తున్నారనీ అది ప్రశంసార్హమయిన విషయమనీ అన్నారు.

అమెరికాలోని కార్పొరేషనుల గురించి విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. రాఘవరావు మాట్లాడుతూ రాక్ ఫెల్లర్, జనరల్ మోటార్సు, ఫోర్డు వంటి మహత్తరమయిన కార్పొరేషనులు అమెరికా సర్వతోముఖాభివృద్ధికి బ్రహ్మాండంగా కృషి చేస్తున్నవనీ, వానికి గల రాజకీయ, ఆర్థిక శక్తులు చెప్పనలవిగాదనీ అన్నారు. ఈ సంస్థల శాఖలు విదేశాల్లో సైతం బాగాపాతుకొని పోయివున్న అంశం గుర్తించాలని అన్నారు.

విజయవాడ ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజి కామర్స్ లెక్చరరు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ అమెరికాలోని అప్పు విధానం గూర్చి ప్రసంగిస్తూ అక్కడి బ్యాంకులు అప్పులిచ్చే విధానంచాలావిశిష్టమయినదనీ, నేషనల్ బ్యాంకులు, స్టేటుబ్యాంకులు గ్రూపుబ్యాంకులు, కరెస్పాండెన్సు బ్యాంకులు, సేవింగ్సుబ్యాంకులు, అప్పుల బ్యాంకులు ఇలా రకరకాలబ్యాంకులు ఆయా వ్యక్తుల, సంస్థల అవసరాలు తీర్చటానికి దేశనిర్మాణాన్ని అనేక విధాల ఉన్నతస్థితికి తీసికొని రావటానికి పనిచేస్తున్నవని అన్నారు.

హిందూ కాలేజి (గుంటూరు) ఎకనమిక్స్ లెక్చరరు శ్రీ పి. వి. నరసింహారావు అమెరికావారు విదేశాలకు చేస్తున్న ఆర్థికసహాయం గూర్చి మాట్లాడుతూ, వారి సహాయ కార్యక్రమం గొప్పదనీ, జపానువారికి మొట్టమొదట ఆర్థికసహాయాన్ని అందచేయటంతో ఈ కార్యక్రమం ఆరంభమయినదనీ ఒకరికి సహాయం చేయాలన్న వారి అభిలాష గమనార్హమనీ అన్నారు.

డైరెక్టరు శ్రీ జనార్దనం వందన సమర్పణతో గోష్ఠి కార్యక్రమం ముగిసింది.

బాలానంద కేంద్రవార్షికోత్సవం

గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ రాచపూడి సుబ్బారావు అధ్యక్షతన బాలానంద కేంద్రం పంచమ వార్షికోత్సవం, బ్రాడీ పేటలోని కేంద్రం ఆవరణలో జరిగింది. శ్రీ ఎస్. ఎస్. రామయ్యపంతులు స్వాగత వచనాలు పలికారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ బాల బాలికల నడవడికని సక్రమంగా తీర్చిదిద్దటానికి ఈ సంఘాల ఆవశ్యకత ఎంతయినా గలదని అన్నారు.

డాక్టరు శంకర మల్లికార్జునరావు మాట్లాడుతూ బాలబాలికల అభివృద్ధికయి ఈ సంస్థ ప్రదర్శిస్తున్న శ్రద్ధాసక్తులు గణనీయాలని అన్నారు.

వినోద కార్యక్రమాలు జరిగినవి.

రోటరీ క్లబ్ ఎన్నికలు

రోటరీక్లబ్‌నకు ఈ క్రింది వారు నూతన కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికయినారు:

అధ్యక్షులు: శ్రీ టి. జాలయ్య. ఉపాధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు, కార్యదర్శి: శ్రీ ఎ. వాసుదేవరావు కోశాధికారి: శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు.

సార్జంటు-ఆట్ - అమ్సు: శ్రీ సి. హనుమంతరావు.

భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 14ప్రిల్ నాటిఉదయంగంటలకు బాపట్లదూరు వెళ్ళి మళ్ళీ అదేరోజు సాయంత్రం తిరిగి నగరం చేరుకోగలరు.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 13

బుధవారము

"విను చల్లని మాటలలో మునిగి యలుక గుబ్బతిలు సముద్ర జలములోనన యుండి యాఅకెప్పుడు గనగన మను బడబాగ్ని కరణి నరేంద్రా!".

- భారతము (శాంతి)

హోమియోపతీ వైద్యము

ఈ వారము హైద్రాబాదు నగరములో హోమియో వైద్యుల సమావేశము జరిగినది. ఇందులో భారత దేశములోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొనినారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఛటర్జీగారు యీ వైద్య విధానము వ్యాప్తి జెందవలసిన ఆవశ్యకతను చక్కగా నిరూపించియున్నారు. ఈ విధానము కొన్ని విదేశాలలో ప్రజాదరణను పొందినది; మన దేశములో కలకత్తా మొదలైన నగరాలలో యీ విధానానికి కొంత వ్యాప్తి కలదు. ఇతర వైద్య విధానాల వలెనే హోమియో విధానమునుగూడ ప్రభుత్వము పరిగణించవలసి యుండునని యీ సమావేశానికి అధ్యక్షత వహించిన మహాశయులు ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన గమనించదగియున్నది.

ఇప్పటికి సుమారు నూటయేబది సంవత్సరాలక్రింద జర్మనీ దేశమున డాక్టర్ హానిమన్ అను వైద్యశాస్త్ర ప్రవీణుడు యీ హోమియో విధానమును అమలులోనికి తీసికొని వచ్చియుండెను. అప్పటి నుండియీవిధానము వివిధదేశాలలో ప్రవేశించి వ్యాప్తి జెందినది. ఈ విధానములో ఔషధాల ఖరీదు చాల స్వల్పము; కొద్ది వ్యయముతో రోగాలకు చికిత్స చేయు యీ పద్ధతి బీద దేశమైన మన దేశములో మిక్కిలి ప్రయోజనకారియని చెప్పవచ్చును. పిల్లల వ్యాధులకు యీ విధానము మిక్కిలి ఉపయోగకరమైనది; అలోపతీ వైద్య విధానములోని కొన్ని ఔషధాల ఉపయోగము వలన కలుగు హానికర ఫలితాలు యీ వైద్య విధానములో లేకపోవుట మరొక ముఖ్యమైన విశేషము. ప్రస్తుతము మన దేశములో ప్రవీణులైన వైద్యుల సంఖ్య చాల తక్కువగా నున్నది; వైద్యుల అవసరము చాల యెక్కువగా నున్నది. మన వైద్య అవసరాలు తీర్చుకొనుట కొరకు హోమియో విధానమును ప్రోత్సహించుట సమంజసముగా నుండగలదు. దేశీయ వైద్య విధానాలైన ఆయుర్వేద, యూనానీలతో పాటు హోమియో వైద్య పద్ధతికిగూడ తగు స్థానము

శార్వరి సం॥ చైత్ర బ॥ విదియ
రా 8-54 స్వాతి ప 1-38
రా వ 6-46 మొ: 8-14 వరకు
(శాలివాహన శకము: 1882)
1960 ఏప్రిల్ 13 బుధవారము

నిచ్చినచో మన అవసరాల దృష్ట్యా అత్యంత ఉపయుక్తముగా నుండగలదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యీ సూచనను సానుభూతితో పరిశీలించగలవని ఆశించుచున్నాము.

ఈ సమావేశములో మరొక సూచన చేయబడినది. హోమియో వైద్య విధానానికి అఖిలభారత స్థాయిలో ఒక పాఠ్య ప్రణాళికను నిర్ణయించి, బోధనా విధానములలో భిన్నత్వమును తొలగించవలెననునది యీ సూచన. ఈ సూచనకూడ గమనించదగియున్నది. భిన్న ప్రాంతాలలో భిన్న బోధనా విధానాలు అనుసరింపబడుట మంచిది కాదు. హోమియో వైద్య విధానము కొన్ని విశిష్టమైన సూత్రాల మీద ఆధారపడియున్నది. ఆ సూత్రాలకు అనుగుణముగా యీ విధానము అభివృద్ధిపొందవలసియుండును. ఇందుకొరకు మూడు లేక నాలుగు సంవత్సరాల అధ్యయనమునకు కావలసిన పాఠ్యప్రణాళికను సిద్ధము చేయవలెనని యీ సమావేశములో సూచించబడినది. ఈ సమావేశములో ఇంకను హోమియో వైద్య విధానానికి సంబంధించిన సమస్యలు కొన్ని చర్చింపబడి, తీర్మానాలు చేయబడినవి. ఈ తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి, మన దేశ అవసరాల దృష్ట్యా దేశ ప్రయోజనాలకు అనుగుణముగా యీ విధానమును ప్రోత్సహించుటకు తగు చర్యలు తీసికొనగలవని ఆశించుచున్నాము.

.....

షార్ట్‌హాండ్, టైప్‌రైటింగ్ పరీక్షలు

1960 జూన్ నెలలో హైదరాబాదు కేంద్రంలో

హైదరాబాద్, ఏప్రిల్ 12

నిమిషానికి 80,100,120, 150 మాటల వేగంలో ఇంగ్లీషు షార్టుహాండ్, నిమిషానికి 30, 40, 50 మాటలవేగములో ఇంగ్లీషు టైప్‌రైటింగ్ (పిట్మన్ పద్ధతి మాత్రం) ప్రభుత్వ పరీక్షలు [తెలంగాణాప్రాంతం] సాంకేతిక విద్యాశాఖచే 1960 జూన్ నెలలో హైదరాబాదు కేంద్రంలో మాత్రం జరుపబడుతాయి. తెలంగాణా పాఠ్యపరిణాళిక ననుసరించి ఇంగ్లీషు షార్టుహాండ్, టైపు రైటింగ్ పరీక్షలుజరుపబడటం ఇదే ఆఖరు. 1-7-1960 నుంచి యీ పరీక్షలు మళ్ళీ జరుపబడవు.

తెలంగాణా పాఠ్య ప్రణాళిక ననుసరించి లోగడ జరిగిన షార్టుహాండ్, టైప్‌రైటింగ్ పరీక్షలలో తప్పి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వకార్యాలయాలలో గాని, లేదా పబ్లైక్ రిజిష్టర్డ్ వాణిజ్య సంస్థలలో గాని టైపోగ్రాఫర్లుగా లేక టైపిస్టులుగా ప్రస్తుతం పనిచేస్తున్న అభ్యర్థులకూ, సాంకేతిక విద్యాశాఖచే పరిగణింపబడిన సంస్థల [తెలంగాణా పాఠ్యప్రణాళిక] లో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వారికి యీపరీక్షలకు కూర్చొనుటకు అవకాశము వుంటుంది.

పబ్లైక్ పరిగణింపబడిన సంస్థద్వారా షార్టుహాండ్ లేక టైప్‌రైటింగ్ లోయర్ స్పీడు పరీక్షకు హాజరై, ఉత్తీర్ణులైనవారు, హాజరుతో నిమిత్తం లేకుండానే హాయ్యర్ స్పీడు పరీక్షకు కూర్చోవచ్చును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలలో టైనోగ్రాఫర్లుగా గాని, టైపిస్టులుగా గాని పని చేస్తున్న అభ్యర్థులు తమ తను కార్యాలయాల ద్వారా దరఖాస్తులు దాఖలు చేయాలి. పరిగణింపబడని సంస్థలలో శిక్షణ పొందిన వారికీ, ఇతర రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలలో ఉత్తీర్ణులైన లేదా తప్పినవారికి యీ పరీక్షకు కూర్చొనుటకు అవకాశముండదు

నిర్ణీత దరఖాస్తు ఫారములను సక్రమంగా పూరించి, హాని తోపాటు ప్యాస్‌పోర్టు సైజుఫోటో (ధృవపరచబడవలెను) మూడు ఫీజు చెల్లించి తీసుకున్న చలానాను జతపరచి, హైదరాబాదు-దక్కన్, హైదరాగూడలో "ఫయాజ్ మంజిల్" లోగల సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయములో 1960 మే 7 వ తేదీనాటికి అందజేయవలెను. పరీక్షఫీజును ఏపద్దుకు చెల్లించవలసినదీ, ఎంత చెల్లించవలసినదీ దరఖాస్తుఫారములో పేర్కొనబడింది.

దరఖాస్తుఫారములను పైకార్యాలయంనుంచి, ఫారం ఒకటికి 25నయాపైసల చొప్పున స్వయంగా వెళ్ళి చెల్లించిగాని లేదా మనియార్డరుచేసి గాని పొందవచ్చును. ఫారములను పోస్టుద్వారా తెప్పించుకోదలిచినవారు స్వంత చిరునామావ్రాసిన పైరు వక తపాలాబిళ్ళలు అంటించి పంపవలెను. ఫారం ఖరీదు క్రింద పోస్టల్ ఆర్డర్లు గాని, తపాలాబిళ్ళలుగాని అంగీకరింపబడవు, స్వంత చిరునామావ్రాసిన కవరును పంపని వారికి కూడా ఫారములు పంపబడవు.

పోచంపల్లి-భూదాన గంగోత్రి

శ్రీ సి. వి. నరసింహారెడ్డి

(జిల్లా పబ్లిసిటీ అసిస్టెంటు, నల్లగొండ)

పోచంపల్లి హైద్రాబాదు నగరమునకు 28 మైళ్ళు, నల్లగొండ జిల్లా కేంద్రము నుండి 50 మైళ్ళ దూరమున భువనగిరి తాలూకాలోని చిన్న నిగ్రామము. దీని జనాభా దాదాపు 3200 వుంటుంది. ఏడు వందల గృహములు. 7888 ఎకరములు విస్తీర్ణము కల్గియున్న గ్రామమిది.

పోచంపల్లి తెలంగాణాలో భూదాన ఉద్యమానికి జన్మస్థానమై యావత్ప్రపంచాన్ని ఆకర్షించింది. ఈ గ్రామము చరిత్రాత్మక గ్రామముగా విలసిల్లుచున్నది. భూదాన యజ్ఞమునకు సహకార వ్యవసాయ విధానానికి దారిచూపిన ఆదర్శనీయమైన గ్రామము.

పోచంపల్లి ఒకప్పుడు గాజుల పరిశ్రమకు పేరుగాంచినది గావున దీనిని గాజుల పోచంపల్లి యని కూడ వ్యవహరింతురు ఒకనాడు కేవల ఎనిగాజుల పరిశ్రమకే పేరుగాంచిన యీ చిన్న గ్రామము భూదానయుద్యమ ఫలితంగా అన్ని రంగాలలో అభివృద్ధిగాంచుచున్నది. గ్రామస్థులలో వారి జీవితాభివృద్ధికి అవసరమైన నూతన చైతన్యము వికసించింది. స్త్రీలు పురుషులు గ్రామాభ్యుదయ కార్యక్రమాల్లో నిమగ్నులై యున్నారు.

ఆచార్య వినోబాభావే తెలంగాణా యాత్రలో ఏప్రిల్ 15 వ తేదీన బయలు దేరి ప్రప్రథమంగా ఏప్రిల్ 18,1951 సం.లో పోచంపల్లిగ్రామము చేరిరి. ఆచార్య వినోబాభావే గ్రామములో సంచారము చేయుచు అక్కడి ప్రజల కష్టసుఖాలను తెలిసికొనిరి. అది వేసవి కాలము. సమయము మధ్యాహ్నము 1 గం లకు సూర్యుడు తమ కిరణాలను గ్రామముపై వెదజల్లుచున్నప్పుడు హరిజనులు మరియు తరితర ప్రజలు వినోబాభావేను కలుసుకోవడానికి వచ్చిరి. అందరు ఒక చెట్టు నీడక్రింద కూర్చున్నారు. అక్కడున్న పెద్దలందరు గ్రామీణుల కష్టజీవితముపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చుచున్నారు. ఆ సమయమున అక్కడున్నవారిని ఉద్దేశిస్తూ ఆచార్య వినోబాభావేవారి సమస్యలను పరిష్కరించటానికి ఏమి ఆలోచిస్తున్నారని ప్రశ్నించగా గ్రామీణుల బీదతనము దారిద్ర్యము దూరము చేయాలంటే వ్యవసాయము చేయుటకు తమకు కొద్ది భూమి వున్నచాలునని సమాధానమిచ్చిరి. భూమియే తమ సమస్యల పరిష్కారానికి మార్గమని ధైర్యంగా చెప్పిరి. అట్టి భూములను స్వయంగా కష్టపడి పంటలను బాగా పండించగలమని హామీ ఇచ్చిరి.

గ్రామస్తుల యీ కోరికను జాతిపిత గాంధీగారి శిష్యులైన ఆచార్య వినోబాభావేతో కోరిరి. ఏమాత్రము భూమిలేని ఆచార్యులకు యీ సమస్యను ఏలా పరిష్కారము చేయాలని ఆశ్చర్యము కలిగింది. ఆ సమయమున ఆచార్య వినోబాభావే వెంటనే లేచి ధైర్యంగా గాలి, నీరు వలె భూమి కూడ భగవంతుని ఆస్తి. భూమి ఏదో కొద్దిమంది ఆస్తి అని భావించడం పిచ్చితనం, భూమిని ఉచితముగా ఇచ్చి పేరు ప్రఖ్యాతులను పొందండి అని చెప్పిరి అక్కడ గుమిగూడిన సమూహమునకు యీ విషయము చాలా ఆశ్చర్యము కలిగించింది. ఆ ఆచార్య వినోబాభావే జమీందారులను ఉద్దేశిస్తూ "నేను మిమ్ములను ప్రేమపూర్వకముగా దోచుకొనుటకు వచ్చినాను" మీకు అయిదుగురు కొడుకులుంటే నన్ను ఆరవ కొడుకుగా భావించండి, అదే విధంగా నా భాగాన్ని దరిద్రనారాయణునికివ్వండి, అని చెప్పిరి.

అంతా చప్పుడులేకుండా కూర్చున్నారు. ఆచార్య వినోబాభావే మాటలు వారిని ఆశ్చర్య చకితులు చేసినవి. ఆచార్య మాటలు వారిలో విద్యుద్ధీపంగా ప్రవహించినవి. ఆ గ్రామ ప్రముఖ జమీందార్ శ్రీ వేదిర రాంచంద్రారెడ్డి ముందుకు వచ్చారు. తమ ఆస్తినుండి వంద ఎకరాల భూమిని భూదానంగా ఇచ్చుటకు ప్రకటించారు. ఆచార్య వినోబాభావే సంతోషానికి మేరలేదు. జమీందారు ప్రకటనను విని అక్కడి ప్రజలు ఆశ్చర్యపడ్డారు. వారి ఉదార భావానికి సంతోషము వెలిబుచ్చారు; వారి సేవను కొందరు ప్రశంసించారు.

అప్పుడు ఆచార్య వినోబాభావే శ్రీ వేదిర రాంచంద్రారెడ్డిగారి ప్రకటనను ప్రశంసించారు. భూమిలేని వారు యీ భూమిని సహకార విధానాలపై వ్యవసాయము చేస్తామని అంగీకరిస్తే వారికి ఇవ్వబడునని చెప్పారు.

అక్కడున్న హరిజనుల సంతోషం వర్ణనాతీతం- నిరోజా కోరికను అంగీకరించి సహకార వ్యవసాయాన్ని చేయుటకు 40 హరిజన కుటుంబాలవారు ముందుకు వచ్చి ఆ భూమిని తీసికొనుటకు సిద్ధమయిరి.

ఈ విధంగా భూదానోద్యమము పోచంపల్లి గ్రామములో మొదలయినది. ఆనాడు పోచంపల్లి నిద్రనుండి మేల్కొన్నది. ఆనాటినుండి అక్కడి ప్రజలు చాలా కష్టపడుతు ఆదర్శవంతమైన సాంఘిక జీవితానికి నాంది చేశారు. దీనితో ఆచార్య వినోబాభావేగార్కి ఈ ఉద్యమములో గట్టి నమ్మకము కల్గినది. ఈ ఉద్యమము ద్వారా శాంతి యుతంగా సమాజంలో గొప్ప మార్పును తీసుకరావాలని ఆచార్య వినోబాభావేగారి దృఢ సంకల్పము.

వెంటనే తెలంగాణాలో 70రోజులు పర్యటించి 625 మైళ్ళ పాదయాత్రి చేశారు. రెండు వందల గ్రామాలలో పీద ప్రజల జీవిత విధానాలను చక్కగా పరిశీలించారు. వివిధ ప్రదేశాలలో ధనికుల నుద్దేశించి, తమ ఆస్తిలో ఆరవ భాగము భూదానంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భూదాన ఉద్యమానికి ప్రజల ఆదరణ విరివిగా లభించింది.

తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత ఆచార్య వినోబాభావే జనవరి 30, 1956 సం. లో పోచంపల్లి ప్రవేశించారు. ఈ కాలంలో వారు భారత దేశంలోని వివిధ ప్రదేశాలలో 16వేల మైళ్ళు తిరిగి దాదాపు 42 లక్షల ఎకరాల భూమిని 5 లక్షల జమీందారుల నుండి సేకరించారు. ఆచార్య తిరిగి వచ్చేవరకు పోచంపల్లిలో నూతన జీవితము వికసించినది. అనాటి నుండి యీ గ్రామ ప్రజలలో నూతన జ్యోతి వెలిగింది. నూతన భావాలకు, నవ జీవనానికి నాంది అయింది. క్రొత్త భావాలతో నూతన దృక్పథాలతో పోచంపల్లి గ్రామస్థులు నూతన జీవితానికి అలవడ్డారు. హరిజనులు ఇతర కులాలవారితో సమాన స్థాయిని పొందారు. అంటరానితనాన్ని సంపూర్ణంగా నిర్మూలించబడింది. భారతదేశములో సోషలిస్టు సమాజ వ్యవస్థ విధానానికి మార్గం చూపిన గౌరవము యీ గ్రామానికే దక్కినదని భావించబడుతున్నది.

గ్రామస్థులు మద్యపాన నిషేధానికి అంగీకరించారు. ఖాదీ బోర్డు వారు ఇచ్చే ఆర్థిక సహాయముచే 80 మంది గీత పారిశ్రామికులు ఒక సహకార సంఘాన్ని ఏర్పరుచుకుని తాటి బెల్లము పరిశ్రమను అభివృద్ధి పరచుచున్నారు. తెలంగాణాలో మద్యపాన నిషేధం అమలుకు సిద్ధమైన ప్రప్రథమమైన గ్రామం ఇదే. ఇక్కడి చేనేత పారిశ్రామికులు సహకార సూత్రాలపై ఒక చేనేత సహకార సంఘాన్ని ఏర్పరచుకున్నారు. వీరి అద్దకము చాలా పేరు గాంచినది. ఇక్కడే వీరెలు, రుమాళ్ళు విదేశాలకు ఎగుమతి చేయబడుచున్నవి. ఇక్కడి చేనేత పారిశ్రామికులకు మంచి ఆరోగ్యకరమైన గృహవసతి కల్పించు దృష్టితో ప్రభుత్వ సహాయముచే 100 గృహములు నిర్మించబడుచున్నవి. గ్రామీణ కళావృత్తులలో తగిన తర్ఫీదు లిచ్చుటకు ఒక శిక్షణా కేంద్రమునుకూడ ఏర్పరచబడినది.

భూదానముగా ఇవ్వబడిన భూమిని హరిజనులు సహకార సూత్రాలపై వ్యవసాయము చేసుకుంటున్నారు. వారి అర్కలను సమీకరించి వ్యవసాయము చేస్తూ పంటను పంచుకుంటున్నారు ఒక చర్కా కేంద్రము కూడా ఏర్పాటు చేయబడినది. నిరుద్యోగ సమస్యను నిర్మూలించే దృష్టితో చాల చర్కాలుగృహాలకుసప్లయిచేయబడినవి. అంబర్ చర్కా శిక్షణా కేంద్రమును నెలకొల్పి చాలా మందికి శిక్షణయివ్వబడింది. అంబర్ చర్కాలు యీ గ్రామములో వున్నవి. ఈ గ్రామములోని అరవ వంతు భూమి భూదానముగా ఇవ్వబడినది. శ్రీ శ్రీమన్నారాయణ ట్రస్టింగు కమిషన్ సభ్యులు గత సంవత్సరం పోచంపల్లి దర్శించి ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ పోచంపల్లిప్రజలపైగొప్ప గురుతర బాధ్యత వున్నదన్నారు ఆచార్య వినోబాభావే సూత్రీకరించిన సిద్ధాంతముల ననుసరించి ఈ గ్రామాన్ని నమూనా గ్రామంగా తయారు చేయాలని సహకార స్ఫూర్తితో పని చేసి గ్రామ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచాలని ఉద్బోధించారు. ఆ సమయమున భూదానకర్త శ్రీ వెదిరె రాంచంద్రారెడ్డిగారు తమభూమినంతయు సహకారసూత్రాలపై వ్యవసాయము చేయుటకయి సిద్ధముగా నున్నారని ప్రకటించిరి. యితరులుకూడ సహకార సంఘములలోచేరాలనిఉద్బోధించారు. ఈ గ్రామములో వినోబా యువజన మండలిని కూడ స్థాపించారు. వీరు చేసే నిర్మాణ క్రమములు ప్రశంసించదగినవి. యువజనమండలి సభ్యులు గ్రామదాన భూదాన ఉద్యమములను ప్రచారము చేయుటతో బాటు వివిధ గ్రామాలకు తిరిగి సహకార వ్యవసాయానికి కృషి చేస్తున్నారు. ప్రతిరోజు వినోబా మందిరంలో ప్రార్థన జరుగుతున్నది. మానవుని హృదయాన్ని మనస్సుని మార్చిన యీ పోచంపల్లి గ్రామము యావత్ప్రపంచానికి నమూనా గ్రామముగా తయారయి గొప్ప యాత్రాస్థలంగా అభివృద్ధి నొందుచున్నది.

(పోచంపల్లిలో ఏప్రిల్ 12 నుండి 18వరకు జరుగుతున్న భూదానసప్తాహ సందర్భంగా ప్రచురితం)

1968లో మనిషితో అమెరికా రాకెట్ ప్రయోగం

వాషింగ్టన్, ఏప్రిల్ 12

చంద్రమండలానికిగాని లేదా చంద్రుని చుట్టూ ఒక పరిధిలో తిరిగేందుకుగాని మానవునితో కూడిన రాకెట్ ప్రయోగాన్ని 1968 ప్రాంతంలో అమెరికా నిర్వహించగలదని నేడు వెల్లడించ బడింది. అమెరికా ప్రతినిధుల సభ అప్రాప్రియేషన్స్ ఉపసంఘ సమావేశంలో గత మాసమందు అంతరిక్ష వ్యవహారాల నిపుణుడు డా॥ హ్యూబ్రెయిడెన్ యీ విషయం ప్రకటించినట్లు నేడు వెల్లడింప బడిన నివేదికలో ఉంది. 1968-69 లో చంద్రమండలానికి ఒక రాకెట్‌ను ప్రయోగించి అక్కడి భూమి సమూహాలను ఇక్కడికి తెప్పించే ప్రయత్నాన్ని కూడా అమెరికా చేస్తుందని డా॥ వెర్న్‌హెర్ ఫోబ్రాన్ కూడా ఉపసంఘ సమావేశంలో తెలిపారు.

హిందీ టైపిస్టులు, స్టెనోల శిక్షణ

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లో కేంద్రాలఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ప్రతియేటా 2వేలమంది హిందీ టైపిస్టులను 500 మంది హిందీ స్టెనోగ్రాఫర్లను శిక్షణనిచ్చి తయారుచేసేందుకు కేంద్రప్రభుత్వం ఢిల్లీలో రెండు కేంద్రాలను, బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లో ఒక్కొక్క కేంద్రాన్ని నడుపదలుస్తున్నట్లు నేడు రాజ్యసభలో హోంమంత్రి పండిత పంత్ ప్రకటించారు.

యూనియను పబ్లికు సర్వీసు కమీషనువారు హిందీ స్టెనోగ్రఫీ పరీక్షలు పెట్టడంలేదనికూడ ఆయన అన్నారు. ఈ కేంద్రాలద్వారా కాకుండా ప్రభుత్వము ఏటా 100హిందీటైనోగ్రాఫర్లను 400 హిందీ టైపిస్టులను తయారుచేయదలుస్తున్నట్లుకూడ ఆయనచెప్పారు.

కార్మికులకు ఇళ్ల నిమిత్తం పి.ఎఫ్‌నుండి అడ్వాన్సులు

తిరిగి కట్టనవసరం లేని పద్ధతిపై పథకంలో సవరణద్వారా సదుపాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

పారిశ్రామిక కార్మికులు స్వయంగా ఇళ్ళు నిర్మించుకోడానికి గాని లేదా కొనడానికి గాని లేదా సబ్సిడీగల పారిశ్రామిక గృహనిర్మాణ పథకం ద్వారా ఇల్లు సంపాందిచుకోడానికిగాని తమ ప్రావిడెంట్ ఫండ్ నుండి అడ్వాన్సులు తీసుకోవచ్చు; యీ అడ్వాన్సులు తిరిగి కట్ట నక్కరలేదు.

1952 ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పథకానికి కావించబడిన సవరణ ప్రకారం యీ సదుపాయం కల్పింపబడింది. నేడు లోకసభలో యీ సవరణను డిప్యూటీ కార్మికమంత్రి అబిదలీ ప్రతిపాదించారు.

సబ్సిడీగల పారిశ్రామిక గృహనిర్మాణ పథకం ప్రకారం ఇల్లు సంపాదించుకొనే కార్మికుడు తన ప్రాతిపదిక వేతనానికి 12 రెట్లు ధనంగాని తాను స్వయంగా పి.ఎఫ్‌కు కట్టినంత మొత్తంగాని అడ్వాన్స్‌గా పొందవచ్చు. దీనికి లభించే వడ్డీకూడా అడ్వాన్స్‌తోకలిపి పొందవచ్చు. ఈ మొత్తంగాని పొందే ఇంటి ఖరీదులో ఆతని వాటాగాని ఏది తక్కువగా ఉంటే అంతమొత్తం అడ్వాన్స్‌గా ఇవ్వబడుతుంది. ఇల్లు కొనదలిచినా కట్టదలిచినా ఇదేపద్ధతిపై అడ్వాన్స్ ఇస్తారు, కాని కొనే ఇంటి ఖరీదుతో నిమిత్తం ఉండదు.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పథకం ఇప్పుడు 41 పరిశ్రమలకు వర్తిస్తున్నది. గత సంవత్సరాంతం వరకు 6.46 లక్షల ఉద్యోగులుగల 7182 సంస్థలు యీ స్కీం అమలు పరిచాయి. ఈ పి. ఎఫ్. క్రింద కూడి ఉన్న మొత్తం ధనం 160 కోట్లు. (ఋణాలు గాను ఇన్సూరెన్స్ పాలసీల కొరకు ఇచ్చివేయ బడిన మొత్తం ఇందులో చేర్చబడలేదు.)

గృహాల నిర్మాణానికి రూ. 2 లక్షలు

నల్లగొండ జిల్లాకై మంజూరి

నల్లగొండ, ఏప్రిల్ 12

తక్కువ ఆదాయవర్గాలకు గృహాల నిర్మాణానికై తోడ్పడేందుకు గాను 1960 - 61 సంవత్సరానికి నల్లగొండ జిల్లాకు రు. 2 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినది. ఈడబ్బు గృహనిర్మాణ సహకార సంఘాల కివ్వబడుతుంది.

నల్లగొండ స్థానికంలో నాగార్జున గృహనిర్మాణ సహకారసంఘం 60 మంది సభ్యులతో ఏర్పరచబడినది. వర్తమాన సంవత్సరంలో దాదాపు 40 ఇండ్లు నిర్మింపబడగలవు.

రాష్ట్ర క్రీడామండలికి మెమోరాండం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ కే. బ్రహ్మానందరెడ్డికి ఆటలకు సంబంధించిన వివరాలను, శాస్త్రీయ పద్ధతులను, తగు శిక్షణను నేకరించుటకుగాను అడిషనల్ ఎ. జి. పి. శ్రీ శివకుమార్ లాల్‌ను రోంనగరంలో జరుగు ఒలంపిక్సుకు పరిశీలకునిగా పంపాలన్న సలహాగల ఒక మెమోరాండం సమర్పించబడినది.

వచ్చే కౌన్సిల్ సమావేశంలో ఈ మెమోరాండం చర్చింపబడుతుందని తెలుస్తున్నది.

యు. పి. శాసన సభలో రామాయణం ప్రతి చించివేత

స్వతంత్ర పోగ్రెసివ్ లెజిస్లేచర్ పార్టీ సభ్యునిచే

లక్నో, ఏప్రిల్ 12

శూద్ర వ్యతిరేక భావాలు రామాయణంలో ఉన్నాయని రామాయణపు ప్రతిని ఒకటి తెచ్చి భుప్‌కిశోర్ అను స్వతంత్ర ప్రోగ్రెసివ్ లెజిస్లేచర్ పార్టీ సభ్యుడు నిన్న యు.పి. విధాన సభలో చించివేయడంవల్ల సభ్యులలో కొంత ఉద్రేకాలు బయలుదేరాయి. ఈ సభ్యుని చర్యకు శాసనసభలోని జనసంఘ పక్షం వాకౌట్ చేసినది.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో షెడ్యూల్డు మరియు వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం ఉండాలని ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై చర్చ జరుగుతుండగా ఈ సంఘటన జరిగినది. తర్వాత ఈ తీర్మానం ఉపసంహరింపబడినది. భుప్‌కిశోర్ ప

రైల్వే వారోత్సవాలు:

ఎలక్ట్రిక్ రైలింజన్ల తయారీకినాంది

శ్రీ కె. సి. లాల్,

(చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారం జనరల్ మేనేజరు)

ఇంతవరకూ ఆవిరి రైలింజన్‌లను మాత్రమే ఉత్పత్తిచేస్తున్న చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో యిప్పుడు ఎల్క్ట్రిక్ రైలింజన్ల తయారీకికూడా కృషిసాగుతోంది. సెంట్రల్ రైల్వేలో ఉపయోగించేందుకుగాను పది డి. సి. ఎలక్ట్రిక్ రైలింజన్‌లను ఉత్పత్తిచేసే పని ఆ కర్మాగారంలో ప్రారంభం కానున్నది. భారతదేశములో ఎలక్ట్రిక్ రైలింజన్ల ఉత్పత్తికి ఇదే నాంది.

తొలి పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో భారత రైల్వేలలోని 209 ఆవిరి రైలింజన్లు వుండేవి. వీటిలో చాలాభాగం పాతబడి పోయినవే. తొలి ప్రణాళికా కాలంలో 1589 కొత్త రైలింజన్లను తెప్పించి పాతబడి పోయినవాటి స్థానంలో ప్రవేశపెట్టారు. వీటిలో 1093 రైలింజన్లు విదేశాలనుంచి వచ్చాయి. మిగిలినవి స్వదేశంలో ఉత్పత్తి అయినవే.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో భారత రైల్వేలలో మొత్తం 9[illegible]62 రైలింజన్లు వుండేవి. వీటిలో 2873 రైలింజన్లు పాతబడి పోవడంవల్ల తీసివేయవలసి వచ్చింది.

అందువల్ల ద్వితీయ ప్రణాళికను రూపొందించేటప్పుడు 1595 బ్రాడ్ గేజి రైలింజన్లనూ, 53[illegible] మీటర్ గేజి రైలింజన్లనూ, 81 నేరోగేజి రైలింజన్లనూ అంటే మొత్తం 2,258 రైలింజన్లను తెప్పించుకోవాలని తలపెట్టబడింది. క్రిందిపట్టికలో పునరుద్ధరణ కార్యక్రమం, ఆదనపు అవసరాల వివరాలు పొందుపరచబడ్డాయి.

	బ్రా. గే	మీ. గే.	నే. గే.
పునరుద్ధరణ	1,062	209	81
అభివృద్ధి	533	373	—
మొత్తం	1595	582	81

ఆ తరువాత ఆవిరి రైలింజన్లు ఎన్ని అవసరమవుతాయో మరొకసారి లెక్కించి, క్రింద పేర్కొన్నవిధంగా కేటాయింపులు చేశారు.

బ్రాడ్ గేజి	1,0[illegible]8
మీటర్ గేజి	934
నేరోగేజి	24
మొత్తము	1,976

పాతబడిపోయిన రైలింజన్ల సంఖ్య ద్వితీయ ప్రణాళికాకాలం పూర్తయ్యేనాటికి చాలవరకు తగ్గుతుందని అనుకుంటున్నారు. పాతబడిన రైలింజన్ల శాతం క్రింది పట్టికలో యివ్వబడింది. మార్చి 31 నాటికి. [illegible]

	శాతి	శాతి	శాతి
1951	23.0	31.0	13.3
1956	3[illegible].5	26.0	16.5
1961	16.2	22.5	6.6

స్వయం సమృద్ధి సాధన

భారత రైల్వేలకు కావలసిన బ్రాడ్ గేజి ఆవిరి రైలింజన్లను పూర్తిగా చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారమూ మీటర్ గేజి ఆవిరి రైలింజన్లను పూర్తిగా తాతా లోకోమోటివ్ అండ్ ఇంజినీరింగు కంపెనీ సప్లయి చేస్తున్నాయి. చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారం ప్రథమ ప్రణాళికా కాలంలో 341 బ్రాడ్ గేజి రైలింజన్లను ఉత్పత్తి చేసింది. ద్వితీయప్రణాళికా కాలంలో అక్కడ దాదాపు 826 రైలింజన్లు ఉత్పత్తి అవుతాయని అనుకుంటున్నారు. తాతా లోకోమోటివ్ అండ్ ఇంజినీరింగు కంపెనీ తొలి ప్రణాళికా కాలంలో 155 మీటర్ గేజి రైలింజన్లను ఉత్పత్తి చేసింది. ద్వితీయ ప్రణాళికా కాలములో దాదాపు 500 రైలింజన్లను ఉత్పత్తి చేస్తుందని అనుకుంటున్నారు. ఈ రెండు కర్మాగారాలలోనూ ఏ గేజి రైలింజన్లు ఉత్పత్తి చేయడానికయినా అవకాశాలు వున్నాయి.

అయితే చిత్తరంజన్ కర్మాగారములో పెద్దతరహా బ్రాడ్ గేజిగూడ్స్ రైలింజన్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. తాతా సంస్థలో పెద్దతరహా మీటర్ గేజి గూడ్సు రైలింజన్లూ, పెద్దతరహా మీటర్ గేజి పాసింజరు రైలింజన్లూ కూడా ఉత్పత్తి అవుతున్నాయి.

మారుతున్న వ్యవస్థ

కాని, యిప్పుడు ఎలక్ట్రిక్ రైళ్ళూ, డీజిల్ రైళ్ళూ ప్రవేశపెట్టడంతో, పెద్దతరహా గూడ్స్ రైలు ఆవిరింజన్‌లు క్రమేణా తగ్గిపోతుంది చిత్తరంజన్ కర్మాగారంలో అప్పుడే పది నీవారు రైలింజన్‌ల ఉత్పత్తి పూర్తి అవుతోంది. బ్రాడ్ గేజి పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైలింజన్లుకూడా ఉత్పత్తి చేయనున్నది. ఇకముందు ఇంకా అనేక రకాల రైలింజన్లు అక్కడ ఉత్పత్తి కాగల పని అనుకుంటున్నారు.

ఆవిరి ఇంజన్ల విషయంలో స్వయం సమృద్ధి ఎలా సాధించబడుతుందో క్రింది పట్టికనుబట్టి తెలియగలదు.

	సేకరించిన రైలింజన్ల మొత్తం సంఖ్య	స్వదేశంలో ఉత్పత్తి	శాతం
మొదటి ప్రణాళిక	1,589	496	31.0
రెండవ ప్రణాళిక	1,952	1,3[illegible]6	68.0

బ్రాడ్ గేజి ఆవిరిరైలింజన్లఉత్పత్తి విషయంలో దేశంలో స్వయం సమృద్ధిని సాధించడమేగాక చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగార రైల్వేబోర్డు తాలూకు పరిశోధనల, నమూనాల, ప్రమాణాల వ్యవస్థ సహకారంతో రైలింజన్ల తయారీలో స్వదేశీ సరుకును ఎక్కువగా వాడుతూ విదేశాలనుంచి వాటికి సంబంధించిన దిగుమతులను చాలావరకూ తగ్గించింది. ఒక్కొక్క రైలింజనును ఉత్పత్తి చేయడంలో దిగుమతి చేసుకోబడుతున్న సరుకు విలువ క్రమంగా ఎలా తగ్గుతూ వచ్చిందో క్రింది పట్టికనుబట్టి తెలుసుకోవచ్చును.

1954-56	...	రు. 1,44,00[illegible]
1955-56	...	రు. 1,41,000
1956-57	...	రు. 1,38,7[illegible]0
1957-58	...	రు. 1,3[illegible],000
1958-59	...	రు. 1,21,000
1959-60	...	రు. 70,000

దేశంలో నెలకొల్పబడిన కొత్త ఉక్కు కర్మాగారాలు పూర్తి ఉత్పత్తిని ప్రారంభించి, స్వదేశీ ఉక్కు తగినంతగా అందితే ఒక్కొక్క ఆవిరి రైలింజనును ఉత్పత్తి చేసేందుకు రు. 5 వేలకంటే ఎక్కువ విలువైన సరుకును విదేశాలనుంచి దిగుమతి చేసుకోనక్కరలేదు.

నమూనాల తయారీ

రైలింజన్ల ఉత్పత్తిశక్తిని పెంపొందించడానికీ, రైలింజన్ల తయారీలో ఎక్కువగా స్వదేశీ సరుకునే వాడడానికీ రైల్వేబోర్డు తాలూకు పరిశోధనలూ, నమూనాలూ, ప్రమాణాల వ్యవస్థలో ఎంతో కృషిసాగింది.

స్వాతంత్ర్య సిద్ధికిపూర్వం భారత దేశంలోని వివిధ రైల్వేలకు, బ్రిటనులోని ఇంజినీరింగు వ్యాపార సంస్థలు సలహా సంస్థలుగా వుండేవి. భారత దేశంలో కేంద్ర ప్రమాణాల కార్యాలయం అంటూ ఒక చిన్న కార్యాలయం మాత్రం పరిమిత లక్ష్యాలతో పనిచేసేది. కాని స్వాతంత్ర్యసిద్ధి అనంతరం యీ ప్రమాణాల కార్యాలయాన్ని పరిశోధనల, నమూనాల ప్రమాణాల వ్యవస్థ అభివృద్ధిచేశారు. బ్రిటిషు ఇంజినీరింగు సలహాసంస్థతో ఒప్పందం రద్దుచేసుకున్నారు. నాటి నుంచి ఈ కార్యాలయమే నమూనాలు రూపొందిస్తూ ప్రమాణాలు నిర్దేశిస్తూ రైలింజన్ల నిర్మాణంలో ఆదుగడుగునా సలహాలిస్తూ ఆవిరి రైలింజన్లలో స్వయం సమృద్ధి సాధనకు తోడ్పడింది. స్వదేశీ అవసరాలకూ సామర్థ్యాలకూ తగిన రీతిని బ్రిటిషు ప్రమాణాలను సవరించడం జరిగింది.

తక్కువఖర్చుతో ఎక్కువఉత్పత్తి

ఈ సంవత్సరం మార్చి నెలలో చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో 1000 వ రైలింజను తయారయింది.

1950 లో ఆ కర్మాగారంలో రైలింజన్ల ఉత్పత్తి ప్రారంభమయింది. అప్పటినుంచి నేటివరకూ వాటి ఉత్పత్తి క్రమంగా పెరుగుతూ వుండడంతో అక్కడ తయారవుతున్న రైలింజన్ల ఖరీదు క్రమంగా తగ్గుతూ వచ్చింది. క్రింది పట్టిక చూడండి:-

	ఉత్పత్తయిన ఒక్కొక్క రైలింజన్లు	రైలింజనుఖరీదు (వేలరూపాలలో)
1950-51	7	841
1951-52	17	875
1952-53	33	922
1953-54	64	7[illegible]4
1954-55	98	608
1955-56	129	50[illegible]
1956-57	156	455
1957-58	164	454
1958-59	165	457
1959-60	173(అంచనా)	460
	(ఇంచుమించు)	

ఖరీదు చేయడమవుతుంది. ఈ సందర్భంలో చెప్పుకోదగిన కృషి సాగవలసి వుంది. చిత్తరంజన్ రైలింజన్‌ల కర్మాగారమూ, పరిశోధనలూ, నమూనాలూ, ప్రమాణాల వ్యవస్థ యిందుకు పట్టుదలతో పూనుకున్నాయి. ఆవిరి రైలింజన్‌లవలెనే ఎలక్ట్రిక్ రైలింజన్లను ఉత్పత్తిచేయడంలో కూడా విజయం తప్పక సిద్ధించగలదని ఆశ.

రేడియో సెట్లఉత్పత్తిలో స్వయం సమృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

దేశంలో రేడియో సెట్ల విషయములో యిదివరకే స్వయం సమృద్ధి సాధించబడిందనీ, 1957 అక్టోబరు నుంచీ వాటి దిగుమతులపై పూర్తి నిషేధం విధించబడిందనీ, కేంద్రపారిశ్రామికమంత్రి శ్రీ మనూభాయ్‌షా ఇటీవల రాజ్యసభలో శ్రీ జాగల్ కిశోర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియజేశారు. అయితే ఫ్యాక్టరీవద్ద రేడియో ఖరీదులో నూటికి 35 నుంచి 40 వంతుల వరకూ విలువైన కొన్ని విడిభాగాలనూ, పరికరాలనూ దిగుమతి చేసుకునేందుకు అనుమతించబడుతోందనీ, తృతీయ ప్రణాళికా కాలం ఆఖరయ్యేనాటికి వీటివిషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించగలదని భావించబడుతోందనీ కూడా శ్రీ మనూభాయిషా తన సమాధానంలో వివరించారు.

.....

శ్రీ ప్రతాపగిరి లక్ష్మీనర్సింహా స్వామిమూర్తి ప్రతిష్ఠ ఉత్సవము

ఉడిత్యాల, ఏప్రిల్ 12

ఉడిత్యాల గ్రామ దివ్యజీవనసంఘ ఆధ్వర్యమున 1008 శ్రీశ్రీశ్రీ సీతారామయతీంద్రులవారి యాజమాన్యమున శ్రీ ప్రతాపగిరి లక్ష్మీనృసింహస్వామి వారి మూర్తి ప్రతిష్ఠాపన ఉత్సవము సోమవారము దివి 11 ఏప్రిల్ 1960 నుండి ఆదివారం దివి 17 ఏప్రిల్ 1960 ఏడు రోజులవరకు, మొకాం కాంసానిపల్లి గిరయ్యగుట్ట తా॥ శాద్‌నగర్, జి॥ మహబూబునగర్, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయబడుతున్నది. నిన్న శ్రీవరపర నర్సింగరావు యోగాసన, జలాసన, జలస్తంభన ప్రదర్శనములు కావించిరి. ప్రతిదినము సీతారామయతీంద్రుల ధర్మోపన్యాసములు ఏర్పాటైనవి.

శ్రీ రామావధాని, శ్రీ జానకీరాం రావు, శ్రీ సి. వెంకటాచార్యులు, శ్రీ నురభిశర్మ, శ్రీ బి. యస్. రావుల ఉపన్యాసములుండును.

.....

కర్నూలు జిల్లాలో పొదుపు ఉద్యమం వసూళ్లు

కర్నూలు, ఏప్రిల్ 12

కర్నూలు జిల్లాలో పొదుపుఉద్యమంకోసం ఆదోని, కర్నూలు, నంద్యాల మండలాలలో సినిమానటకి కుమారి కుచలకుమారి నృత్యంద్వారా ఆదోనిలో దాదాపు 2,50 లక్షలు, కర్నూలులో రు. 5 లక్షలు, నంద్యాలలో రు. 2,50 లక్షలు వసూలు అయినట్లు తెలుస్తున్నది.

కోసూరు హరిజనులకు రేడియో బహూకరణ

విజయవాడ, ఏప్రిల్ 12

కృష్ణాజిల్లా దివి తాలూకా కోసూరు గ్రామ హరిజనవాడలో హరిజనులు శ్రమదానంతోనూ స్థానిక సవర్ణుల సహకారముతోనూ నిర్మించుకున్న పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘము తరఫున ఒక రేడియో సెట్టు బహుమానముగా ఇవ్వబడినది.

కొత్త ఉత్పత్తి శాఖల ఏర్పాటుకు స్వేచ్ఛగా లైసెన్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

కొత్తగా ఉత్పత్తి శాఖలను ఏర్పాటు చేయడానికి స్వేచ్ఛగా లైసెన్సులు జారీచేసేందుకుగాను కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ 49 పరిశ్రమల జాబితాను తయారు చేసింది. కొత్త ఉత్పత్తిశాఖలను ఏర్పరచడానికి లైసెన్సులు మంజూరు చేయరాదని నిర్ణయించబడిన పరిశ్రమల జాబితాను కూడా ఆ మంత్రిత్వశాఖ రూపొందించింది. అలాంటి పరిశ్రమల సంఖ్య 73.

ఈ జాబితాలు యిప్పుడు అమలులో వుంటాయి. అప్పుడప్పుడు యీజాబితాలను సమీక్షిస్తూవుంటారు.

కొత్త ఉత్పత్తి శాఖలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వామోదాన్ని కోరుతూ వచ్చే దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించేందుకు యీ జాబితాలు తోడ్పడతాయి.

స్వేచ్ఛగా లైసెన్సులు జారీ చేయబడే పరిశ్రమల జాబితాలో ఇంజినీరింగు పరిశ్రమల సంఖ్య 22 తదితర పరిశ్రమల సంఖ్య 27.

లైసెన్సులు జారీచేయరాదని నిర్ణయించబడిన పరిశ్రమల జాబితాలో 32 ఇంజినీరింగు పరిశ్రమలూ, 40 తదితర పరిశ్రమలూ వున్నాయి.

లోహాయుధాల తయారీలో ఆంధ్రులనైపుణ్యం

రోటరీక్లబ్‌లో తాతా సంస్థ మేనేజరు చెట్టూర్ ఉపన్యాసం

విజయవాడ, ఏప్రిల్ 12

"ఆంధ్రులు మధ్యయుగంలోనే లోహపు ఆయుధాలను ఇతర దేశాలకు తయారుచేసి పంపించారని" గతవారములో రోటరీ క్లబ్ విందు సభలో ప్రసంగిస్తూ స్థానిక తాతా కంపెనీ శాఖ మేనేజరు శ్రీరాందాస్ చెట్టూర్ ప్రస్తావించారు.

ఇప్పుడు ఇనుము ఉక్కు గృహపరిశ్రమలుగ తయారవుతున్నదనీ భారతదేశ ప్రాభవానికి ఢిల్లీలోని తుప్పుపట్టిన 20 శతాబ్దాలనాటి స్తూపం గొప్ప తార్కాణమనీ అన్నారు.

నా ఉద్యోగ విధి అనే సమస్యపై శ్రీ చెట్టూర్ ప్రసంగించారు. తర్వాత స్థానిక ప్రభుత్వ డాక్టరు శ్రీ ఎం.ఎస్. దాసన్న వైద్యవృత్తిలోని గొప్పతనాన్ని గురించి ప్రస్తావించి ప్రజాసేవకు అది ఉత్తమోత్తమైనదన్నారు.

ఈ ఆర్. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు.

గత గురువారం జరిగిన ఎన్నికలలో వచ్చే సంవత్సరానికి శ్రీ మండలిక సత్యనారాయణ అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ చింతా సర్వారావు, కార్యదర్శిగా శ్రీ కల్లూరి శ్రీరామమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ మట్టి రామకృష్ణరావు, సార్జంటు ఎట్ ఆర్మ్సుగా శ్రీ ఎం. రామయ్య, కోశాధికారిగా శ్రీ పాండురంగారావు, డైరెక్టర్లుగా శ్రీ జి. కె. ఎస్. ఆర్య, ఆర్. వి. రాఘవరావు, సి. మాధవరావు ఎన్నికైనారు.

♦ ♦ ♦

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంగీత కళాశాలలోని తరగతులు యీనెల 7వ తేదీనుంచి ప్రారంభించారు. ప్రధాన అధ్యాపకులుగా నియమించబడిన శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన పదవిని ఆనాడే స్వీకరించారు. ఆకాశవాణి లలిత సంగీత ప్రయోక్త పదవినుండి వీరు తప్పుకొన్నారు.

సంగీత కళాశాలలో కర్నాటక సంగీతం, మృదంగం, వీణ, వాయులీనం, భరతనాట్యంలో శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం అన్ని తరగతులకు 40 మంది విద్యార్థులున్నారు.

♦ ♦ ♦

శ్రీ దొడ్డా రంగారావు అనే పి. యు. సి. విద్యార్థిమీద ఐ. పి. సి. 419 సెక్షన్ క్రింద పట్టణ న్యాయవిచారణ రెండవ తరగతి మేజిస్ట్రేటు శ్రీ పి. ఎల్. సుబ్బయ్య ఎదుట మరి ఒకరి పేరుతో పరీక్షకు వెళ్ళినందుకు ఛార్జిని పోలీసులు దాఖలుచేశారు.

రంగారావు రామ్‌కుమార్ అనే తోటివిద్యార్థి హాలుటిక్కట్టు సంపాదించి ఈసారి జరిగిన పి. యు. సి. పరీక్షలలో రెండురోజులపాటు పాల్గొన్నాడు. తర్వాత రోజున రామ్‌కుమార్ తల్లి తన కుమారుడు కొన్నాళ్లుగా కనపడటంలేదని కాలేజికి వచ్చింది. తన కుమారుడు పరీక్షవ్రాస్తున్నట్లుగా కళాశాల అధికారులు ఆమెకు చెప్పారు. ఆమె ఆదుర్దాతో పరీక్షవ్రాసే బాలుణ్ణి చూడవలెననగా మాపించారు. తీరా చూస్తే ఆ కుర్రవాడు తనవాడు కాదు. పోలీసులు రంగారావును అరెస్టుచేశారు. పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంటు ఫిర్యాదుమీద సబిన్‌స్పెక్టరు శ్రీ ఎన్. డి. ఎస్. ప్రకాశరావు దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున 4 గురు సాక్షులు వున్నారు.

♦ ♦ ♦

స్థానిక ఆరోగ్యం, ప్రజా సౌకర్యాల విషయమై కృషి చేసేందుకై పురప్రముఖులతో సివిక్ అపోసియేషన్ అనే సంస్థ ఇటీవల ఇక్కడ ఏర్పడింది. శ్రీ కళాంబి చక్రవర్తి ఈ సంస్థకు అధ్యక్షులుగా ఎన్నికైనారు. (స్వ. వి)

బాలల, యువజనుల సమావేశం

అత్యంత ప్రయోజకరమైనదని మిస్ కార్క్యారే భావన

వాషింగ్టన్, ఏప్రిల్ 12

ఇటీవలే ముగిసిన బాలల, యువజనుల వైట్‌హౌస్ సమావేశం "కనే జకరంగానూ, ఉజ్జ్వలంగానూ" ఉన్నదని భారతీయ ప్రతినిధి మిస్ అనసూయా జి. కార్క్యారే అన్నది.

గరల్ గైడ్లు, గరల్ స్కౌట్లు వరల్డు అసోసియేషన్ రాలూకు ఆసియా ప్రాంత టాకెలింగ్ కమిషనర్‌గా మిస్ కార్క్యారే పనిచేస్తున్నది. న్యూకలట్ (జయపూర్)లోని గెస్లూటే భవనంలో ఈమె ప్రధాన కార్యాలయం అన్నది.

ఈ వారాంతంలో జరిగిన గోష్ఠిలో ఆమె ఇలా వ్యక్తం చేసింది.

"ఆ సమావేశం అనేక విధాల నాకు అపూర్వమని తోచింది. మొదటి విషయం అది బ్రహ్మాండంగా ఉండటం, రెండవ విషయం దానిలో పాల్గొన్న వివిధ వయస్కులు, బాలలు, యువతీయువకులు, మధ్య వయస్కులు వృద్ధులు పాల్గొన్న సమావేశాలను నేనిదివరకు చూచి ఉండలేదు. మూడవదేమంటే దాని అంతర్జాతీయ దృక్పథం జాతీయ ప్రతినిధులకుగల హక్కులు అవకాశాలు, అంతర్జాతీయ ప్రతినిధులందరకూ ఉన్నవి".

ఆ సమావేశం నిర్దిష్టతను సమీక్షిస్తూ మిస్ కార్క్యారే "ప్రపంచ సమైక్యతకై జరిగే కృషికి అదొక తార్కాణం"గా కనిపిస్తున్నదన్నది. "ప్రపంచంలో సుస్థిర శాంతికి అవసరమైన మానవ విలువలు, ఆశయాలను గురించి ప్రాతిపదిక సమావేశంలో గోష్ఠులలో, ప్రపంచ సభల్లో అనేక మంది ఉపన్యసించారు. భౌతిక జీవితంలోగల సుఖసంపదలే జీవిత లక్ష్యం కాదనే వారి విశ్వాసాన్ని వారందరూ వ్యక్తం చేశారు. ఆసియానుంచి వచ్చినవారికి ఆశయాలు, మానవ విలువలు అమూల్యమైనవి కనుకనూ, అమెరికా కేవలం భౌతిక విలువలకు లెక్కచేసే దేశమని మనం దూరంగా ఉండి భావించటం చేతనూ, వారి ఉపన్యాసాలు మనకందరకూ మహోజ్జ్వల సందేశాలుగా ఉన్నవని నా అభిప్రాయం. ఆ సమావేశంతో నా భావన పారిపోయింది".

ఈ సమావేశంలో పశ్చిమ రాజ్యాలవారు నివేదించిన అనుభవాలు ఆసియా వాసులకు ఎంతో లాభసాటిగా ఉండనున్నవని నా విశ్వాసం."

"అమెరికన్ ప్రజల స్నేహ సౌజన్యాలు, దయా దాక్షిణ్యాలు పరమానందాన్ని కలిగించినవి. ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించినందుకూ, ఇక్కడ నేను పొందిన ఆదరణాభిమానాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు. అది నాకెంతో ఉత్తేజకరంగానూ, ఉజ్జ్వలంగానూ ఉన్నది. ఇతర ప్రతినిధులు కూడా నాతో ఏకీభవిస్తారని నా దృఢ విశ్వాసం" అన్నదామె.

మార్చి 15 వ తేదీని మిస్ కార్క్యారే అమెరికా చేరుకొన్నది. ఆమె వైట్‌హౌస్ సమావేశంలో పాల్గొనే ముందు ఎగువ న్యూయార్కు రాష్ట్రంలో గరల్ స్కౌట్ కార్యకలాపాలను పరిశీలించింది. ప్రస్తుతం ఆమె న్యూయార్కులో స్కౌటింగ్ అధికారులను కలుసుకొంటున్నది. ఏప్రిల్ 5 వ తేదీని విమానంలో లండన్‌కు బయలుదేరి మే నెలలో గ్రీస్‌లో జరిగే ప్రపంచ స్కౌటింగ్ సమావేశంలో పాల్గొని భారతదేశానికి తిరిగి వస్తుంది.

మధ్యభారత్ షుజావల్‌పూర్‌లో జన్మించిన మిస్ కార్క్యారే 24 సంవత్సరాలపాటు భారత గరల్ గైడ్ల ఉద్యమంలో వాలంటీర్‌గా పనిచేసింది. 1957 లో ఆసియా ప్రాంతానికి టాకెలింగ్ కమిషనర్‌గా నియమించబడింది. అప్పటినుంచి అనేక దేశాలలో పర్యటించింది. గరల్ గైడ్లు, గరల్ స్కౌట్ల ఉద్యమాలు ఆసియాలో బాగా విస్తరిస్తున్నవన్నదామె.

తాను అమెరికాలో పర్యటిస్తున్నప్పుడు అక్కడ ప్రజలందరిలోనూ స్వచ్ఛంద సేవకుల్లాగా సమాజాభివృద్ధికి పాటుబడాలనే గట్టి కోరిక ఉన్నట్లు తాను గ్రహించినట్లు తెలియజేసింది మిస్ కార్క్యారే. "భారత దేశంలో కూడా అనేక మంది తేస్వచ్ఛంద సేవకులు ఉన్నారు. అయి ఆసియా అవసరాలు మరింత తీవ్రమైనవి కనుక స్వచ్ఛంద సేవకుల తీవ్ర సేవ అత్యవసరం" అన్నదామె.

తాలూకా గీత పారిశ్రామిక సంఘ సమావేశము

పర్గి, ఏప్రిల్ 12

మహమ్మదాబాదు గ్రామమున, హైద్రాబాదు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. దయానందగౌడు అధ్యక్షతన పర్గి తాలూకా గీత పారిశ్రామికుల సమావేశము జరిగినది. అందు తాలూకా సంఘమునకీ దగువ్యక్తులు దుదహరింపబడినవారు ఎన్నుకోబడిరి: [illegible]

అధ్యక్షులు దుద్యాల లింగయ్య, కార్యదర్శి ములగరి కూర్మయ్య, సహాయ కార్యదర్శి బాలకిష్టయ్య.

రెవెన్యూ సర్కిళ్ళ సమితులు స్థాపించబడినవి.

ఈ సమావేశమునకు మహబూబు నగర జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ రామన్ గౌడు అడ్వొకేటు మ-జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్తూరి రామలింగంగౌడును ఉపన్యసించి



నివ

గ్రైప్ వాటర్ ఇప్పుడు భారత దేశములో దొరకుతోంది!

అంతర్జాతీయ మార్కెట్టులలో ఎన్నో ఏళ్ల అనుభవమును పురస్కరించుకొని యిప్పుడు భారతదేశములో తయారవుతున్న నివ్ గ్రైప్ వాటర్ చంటి పిల్లలకు తక్షణమే ఉపశమనము కలిగిస్తుంది. నివ్ గ్రైప్ వాటర్ చంటి పిల్లల కడుపులోని అస్వస్థతలను, నొప్పులను పోగొట్టును, ఆమ్లమును విరుచును మరియు వాయురోగమును నయముచేయును. పళ్లు వచ్చే సమయములో కలిగే చికాకులు లేకుండా పిల్లవాడు కేరింతలు కొడుతూ హాయిగా ఉండేలా ఉంచుతుంది.

Nip Gripe Water is manufactured in India by Atul Drug House under agreement with Nip Chemicals, Milano, Italy.



ఉత్తమమైన నివ్ గ్రైప్ వాటర్ కావాలని పేరు చెప్పి అడగండి

అతుల్ డ్రగ్ హౌస్
వర్లి, బొంబాయి 18

ADH. 68. TEL EVEREST

డిస్ట్రిబ్యూటర్స్: గణేష్ ఏజన్సీస్ సుల్తాన్ బజార్, హైద్రాబాదు. ఫోన్: 5440 గ్రామ్స్: కెమిస్ట్సు

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి శాసన రీత్యా చర్యలు

ఉత్పత్తి శక్తి పెంపుదల బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

భారతదేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికీ, ఉమ్మడి ప్రయోజనాలకోసం చిన్నతరహా పారిశ్రామిక దారుల పారిశ్రామిక సహకార సంఘాల స్థాపన, సహాయ పరిశ్రమల అభివృద్ధి, సబ్ కంట్రాక్టుల పద్ధతి బహుళ ప్రచారంలోకి తేవడానికి, అమెరికా, ఫ్రాన్సులలోవలె ఉచితమైన శాసనాలను అమలుజరపాలని చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి శక్తి పెంపుదల బృందం సిఫార్సు చేసింది. ఆ బృందం స్వీడెన్, జర్మనీ, అమెరికా, జపానులలో పర్యటించి ఆ దేశాలలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కృషిని పరిశీలించింది. భారత జాతీయ ఉత్పత్తిశక్తి పెంపుదలమండలి సాంకేతిక సహకార సంస్థ సహాయ కార్యక్రమం క్రింద నెలకొల్పిన బృందాలలో ఇది ఏడవది.

చిన్నతరహా పరిశ్రమలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యం క్రిందనే వున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పరిశ్రమల పురోభివృద్ధి చేసే కృషిని సమన్వయపరచడానికి కేంద్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయాలనీ, ఇంతవరకూ యీ పరిశ్రమలు సాధించిన అభివృద్ధిని సుసంఘటితపరచడానికి సముచితమైన శాసనాలు ప్రవేశపెట్టవలసిన తరుణం ఆసన్నమైనదనీ ఆ బృందం తమ నివేదికలో పేర్కొన్నారు. ఆ విషయంగా అమెరికా, జపానులలో అమలులోవున్న చట్టాలు ఎంతవరకూ ఆచరణ యోగ్యమో చిన్నతరహా పరిశ్రమల సంస్థ పరిశీలించాలని ఆ నివేదికలో సూచించారు.

చిన్నతరహా పారిశ్రామికులతో రకరకాల పారిశ్రామిక సహకార సంఘాలను నెలకొల్పాలని, జపానులో మాదిరిగా వాటిని ఏర్పరిస్తే ఉమ్మడి ప్రయోజనాలు చేకూరగలవనీ ఆ బృందం సూచించింది.

దేశ పారిశ్రామిక పురోభివృద్ధి కృషితో సంబంధంగల అన్ని సంస్థలూ సబ్ కాంట్రాక్టుల పద్ధతిని బహుళ ప్రచారంలో తేవడానికీ, సహాయ పరిశ్రమల అభివృద్ధికీ సమన్వయ కృషిని నిర్వహించాలన్నారు. రాష్ట్రాలలోని చిన్నతరహా పారిశ్రామిక సంఘాలు ఆయా రాష్ట్రాలలోని చిన్న పెద్ద పరిశ్రమలకు సంబంధించిన సమగ్ర సమాచారం గల వ్యక్తి దర్శినులను ప్రచురించాలని, చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడంలో పెద్ద పరిశ్రమలు ఎక్కువ శ్రద్ధ వహించాలనీ సూచించబడింది.

చిన్నతరహా వ్యాపారం విషయంలో సబ్ కాంట్రాక్టు పద్ధతిని ప్రోత్సహించాలని ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆదేశివ్వాలనీ, లైసెన్సులకోసం దరఖాస్తులు కొత్త పరిశ్రమలను చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తి చేయగల సరుకులను ఉత్పత్తి చేయకుండా ఒప్పించాలనీ, అమెరికాలోవలె ఇక్కడ కూడా భాగస్వామ్య ఋణాల పద్ధతిని ప్రవేశపెట్టాలనీ, పరిశ్రమలలోనుంచి అనుభవజ్ఞులైన ప్రముఖులను రోజులో కొంత భాగం పనిచేసే పద్ధతిపై శిక్షణ సంస్థలలో పెట్టుకోవాలని కూడా సిఫార్సు చేశారు.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కమిషనరు కార్యాలయంలోని పారిశ్రామిక సమాచార విభాగం ప్రతిపత్తిని పారిశ్రామిక కళా సంస్థ ప్రతిపత్తికి పెంపొందించి పరిశోధనా కృషి ని నిర్వహించాలని కూడా సిఫార్సు చేశారు.

బందరు మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం రాక

బందరు, ఏప్రిల్ 12

కృష్ణాజిల్లా చల్లపల్లి గ్రామానికు కేరళంలకు ఇద్దరు స్థలాలు మంజూరు చేసే సందర్భంలో మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం (సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి) గత వారంలో చల్లపల్లిని చేరారు. చల్లపల్లి పంచాయతీవారు మంత్రిణికి స్వాగత పత్రము సమర్పించారు.

సాయంత్రం బందరుకు ఆమె చల్లపల్లినుంచి వచ్చారు. శ్రీ సన్నాల శేషగోపాలరావు (మున్సిపల్ చైర్మన్) స్వాగత పత్రము సమర్పించారు. మంత్రిణి స్వాగత పత్రములో నుపహరించబడిన అంశములు తనకు సంబంధించినప్పటికీ, ఇతర మంత్రులతో సంప్రదించి తగు ప్రయత్నము చేసెదనని చెప్పుతూ ఈ సమావేశమునకు స్త్రీ కాన్సిలర్లు రానందుకు విచారము వెలిబుచ్చారు. శ్రీయుతులు యస్. ఆర్. వై. శివ రామప్రసాద్ (ఎం. ఎల్. ఏ) ముళ్ళపూడి రాజేశ్వరరావు (ఎం. ఎల్. ఏ) శ్రీమతి జమునాబాయి (హైదరాబాదు సోషల్ వర్కరు) మంత్రిణివెంట ఉన్నారు.

తివాసి పరిశ్రమ, కలంకారి పరిశ్రమ కార్యాలయములను, మహిళా సేవా మండలిని, గవర్నమెంటు ఆడపిల్లల హైస్కూల్‌నూ మంత్రిణి సందర్శించారు.

నల్లగొండ జిల్లా విశేషాలు

నల్గొండ, ఏప్రిల్ 12

నల్గొండ జిల్లాకు చెందిన కొన్ని వివరాలు, విశేషాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి:

ఈ జిల్లాలోగల రెవిన్యూ డివిజన్లు. 3 నల్లగొండ, భువనగిరి, మిరియాలగూడెం; ఉన్నతాలూకాలు. 7- నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, రామన్నపేట, మిరియాలగూడెం, దేవరకొండ, హుజూర్‌నగర్; జిల్లాలోగల సమాజ వికాస కేంద్రాలు. 12- నల్లగొండ, నార్కెట్, నారాయణపురం, భువనగిరి, ఆలేర్, చౌటుప్పల్, సూర్యాపేట, హుజూర్‌నగర్, మిర్యాలగూడెం, పెద్దవూర, దేవరకొండ, చింతపల్లి; జిల్లా మొత్తంమీద పోలీసు స్టేషన్లు 34 వరకూ ఉన్నాయి. ఇక పట్టేదార్ల సంఖ్య 1,75,079 జిల్లాలో జాతీయ రహదార్లు 95 మైళ్ళు పొడవున రాష్ట్ర రహదార్లు 239 మైళ్ళు పొడవున ఉన్నాయి.

యువజన సంక్షేమ కేంద్ర స్థాపన

ఇబ్రాహింపట్నం, ఏప్రిల్ 12

తాలూకా ఇబ్రాహింపట్నములో యువజన సంక్షేమ కేంద్రం 7వ తేదీన నెలకొల్పబడినది. ఈ కేంద్రం హైదరాబాద్ యువజన సంక్షేమ సంఘానికి అనుబంధించి వుంటుంది. ఈ సమావేశానికి హైదరాబాదు యువజన సంక్షేమ కేంద్ర అధ్యక్షులు శ్రీ యం. ఖాన్ అధ్యక్షత వహించి ఆశయాలను వివరించారు.

యువజన సంక్షేమ కేంద్రానికి జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఈ క్రింది వారు ఎన్నికైనారు:

శ్రీ బాసాని నుదిగ్నన్ రెడ్డి (అధ్యక్షుడు), పద్మనాభాచారి (కార్యదర్శి), భద్రప్ప (సహాయ కార్యదర్శి) ఇంకా 8 గురుతో కార్యవర్గం ఏర్పాటైంది. ఈ కేంద్రానికి సలహాసంఘం నియమించబడినది.

ఇందులో తహసీల్దారు శ్రీ బాగాయతు రాంరావు, డా॥ శ్రీ రాంచందర్ శాస్త్రి (అధ్యక్షులు), శ్రీ కె. వి. రెడ్డి (బి. డి. ఒ), శ్రీ అనంతరెడ్డి (పంచాయతీ సమితి అధ్యక్షులు) వుంటారు.

ఇండియా అద్భుత పురోగతి

టి. సి. ఎం. డైరెక్టర్ బైలర్‌పుడ్ ప్రశంస

హైదరాబాదు, ఏప్రిల్ 12

"ఇండియా భవిష్యత్తునన్ను నిజంగా ఆశ్చర్యానంద పరవశుణ్ణి చేస్తున్నది" అని అమెరికా రాయబార కార్యాలయంలో (న్యూఢిల్లీ) ఆర్థిక వ్యవహారాల నిపుణుడు సి. బైలర్‌పుడ్ హైదరాబాదు గోటర్‌కీక్లబ్బు సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు. "స్వయం కృషివల్ల తప్ప ఇతరులవల్ల ఇండియా అభివృద్ధి కాజాలదనే విషయాన్ని భారతీయులు ఖచ్చితంగా తెలుసుకొన్నారు. ఈ విషయం నాకు స్పష్టంగా గ్రహింపు అయింది. నిజమైన శక్త్యుత్సాహాలు ఈ దేశంలో కలవు. దానినిబట్టి ఇండియా అభివృద్ధి తప్పనిసరులు" అని ఆయన తెలిపారు.

ఇండియా ఆర్థిక వ్యవహారాలతో అమెరికా రాయబారి ఆర్థిక శాఖ, సాంకేతిక సహకార కార్యాలయం పరస్పర సంబంధంకల ఏయే వివిధ కార్యాలలో సహకారం నెరపుతుంటాయో ఆయన ఉపన్యాసారంభంలో వివరించారు. ఫోర్డు, రాకెఫెల్లర్ ఫౌండేషన్లుకూడా ఈ దేశంలో కొనసాగిస్తున్న కార్యాలను ఇతర దేశాలు, విస్తీర్ణరాజ్య సమితి ఈ దేశంలో జరుపుతున్న కృషినీ ఆయన తెలిపారు.

సాంకేతిక సహాయ పథకంద్వారా 1951 నుంచి అమెరికాకు 1800 మంది వెళ్ళి శిక్షణ పొందడానికి వీలిచ్చిన శిక్షణ వినిమయ కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని గురించి ఆయన నొక్కివక్కాణించారు. 1951 నుంచి ఇండియా-అమెరికాల సహకార ఫలితంగా ఇంతవరకు ఇండియాకు మొత్తం 200 కోట్ల డాలర్లు (సుమారు 1000 కోట్ల రూపాయలు) ముట్టినవని వుడ్ పేర్కొన్నాడు.

క్రిందటి డిసెంబరులో తన ప్రస్తుత ఉద్యోగాన్ని వుడ్ స్వీకరించడం జరిగింది. ఆయన మొట్టమొదటి సారిగా దక్షిణ భారత దేశాన్ని సందర్శిస్తున్నాడు.

కాన్క్రీటు పలకలనుకోయడానికి అగ్నిజ్వాలలు

ఫ్రీ ఫేబ్రికేటెడ్ నిర్మాణ వస్తువులను తయారుచేసే ఒక కీప్ స్పెక్టరీలో 80, 150 మిల్లిమీటర్ల మందంగల కాంక్రీటు పలకలు, కడ్డీలు, అతివేగముగా వెలువడే అగ్నిజ్వాలతో (జెట్) కోయబడ్డాయి. కాంక్రీటులో 200 మి. మీటర్లలోతు, 35 మి.మీ. వెడల్పుగల రంధ్రాలు చేయడానికికూడా గేస్ జ్వాల జెట్ వుపయోగించబడింది. శబ్దవేగాన్ని మించిన వేగంతో 3,000 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతగల అగ్నిజ్వాలను బయటికి పంపే ఒక పరికరం యిందుకుపయోగించ బడుతుంది. ప్రాణవాయువులో కిరసనాయిలు మంట పెట్టడంద్వారా జ్వాల వెలువడుతుంది.

ఈ సాధనంవల్ల నిర్మాణపు పనులలో శ్రమ వుత్పాదనశక్తి బాగా ఎక్కువవుతుంది.

విషసర్పాల గురించి పరిశోధన

ప్రకృతి పరిస్థితులలోనూ, పంజరాలలోనూ విషసర్పాల జీవితాన్ని పరిశీలించడానికీ, ఔషధాలుగా వాటి విషానికిగల వుపయోగాన్ని పరిశోధించడానికి ఉబ్బెక్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ఒక ప్రత్యేకమైన లేబొరేటరీని నెలకొల్పింది. తాష్కెంట్ జంతు ప్రదర్శనశాల ఆవరణలో సోవియట్ దేశపు మొట్టమొదటి సర్ప ప్రదర్శనశాల నిర్మించబడుతుంది. అందులో 2000 విషసర్పాలుంటాయి. అప్పుడే 500 పాములు యిక్కడికి తీసుకురాబడినవి.

సంబంధించిన పోస్టర్లు అలంకరించబడినవి. నల్లగొండ గాంధీ పార్కులో ఒక బహిరంగ సమావేశము ఏర్పాటు చేయబడినది. సమావేశానికి నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ డబ్ల్యు సుబ్బారావు అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య శాఖాధికారి, జిల్లా ప్రజారోగ్య శాఖాధికారి జిల్లా విద్యా శాఖాధికారి, ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ పులిజాల రంగారావు శ్రీ ఎం. ఎస్. రెడ్డి జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ జి. హెచ్. శంకరరావు ఇతర వైద్య ఆరోగ్య శాఖ నిపుణులు ప్రపంచ ఆరోగ్య దినోత్సవముయొక్క ఆశయాలను మలేరియా వ్యాధి నిర్మూలన విషయాలపై ప్రసంగించారు.

మహిళాభ్యుదయానికి ఇతోధిక కృషి

శ్రీమతులు నాగరత్నమ్మ, కృష్ణవేణిగార్ల ఉద్యోగ

హైదరాబాదు, ఏప్రిల్ 12

"నవభారత నిర్మాణంలో మహిళలు ప్రముఖ పాత్ర వహించవలసి వుంది. అట్టి పాత్రను సమర్థంగా నిర్వహించాలంటే మహిళలలో అభ్యుదయాన్ని సాధించాలి. మహిళా సమాజాలు, సంక్షేమ సంస్థలు మొదలైనవి ఇట్టి అభ్యుదయసాధనకోసం తీవ్రంగా కృషిచేయాలి" అని శ్రీమతి నాగరత్నమ్మ సంతీరవెడ్డి పంజగుట్టమహిళా సమాజ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అభిభాషించారు. పంజగుట్ట మహిళా సమాజం మహిళాభ్యుదయం కోసం ఉత్తమమైన కృషి సల్పుతుండడం ముదావహమని, ఈ సమాజం త్వరలో సొంత భవనం నిర్మించుకోగలదని ఆశిస్తున్నానని ఆమె అన్నారు.

ఉత్సవాలు పంజగుట్ట మహిళా సమాజం కార్యాలయంలో ఈనెల మూడో తేదీన జరిగాయి.

శ్రీమతి కృష్ణవేణీ సంజీవయ్య ప్రసంగిస్తూ స్త్రీలు తమ విజ్ఞానాన్ని పెంపుచేసుకొని పురోగమిస్తూ దేశ కల్యాణానికి సాయశక్తులతో తోడ్పడాలని ఉద్బోధించారు. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలలోపాల్గొని దేశాన్ని సాంస్కృతికంగా పరిపుష్టం చేయటానికి స్త్రీలకే ఎక్కువ అవకాశం, సామర్థ్యం ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని కూడా అన్నారు.

శ్రీమతి చంద్రమతిమ్మ, శ్రీమతి రమణమ్మ చంద్రారెడ్డి, డా॥ సీతాకూడా ప్రసంగించారు. సమాజ కార్యదర్శిని శ్రీమతి రాధా సుబ్రహ్మణ్యం నివేదిక సమర్పించారు. పంజగుట్ట బాలబాలికలు వినోద కార్యక్రమాలు ప్రదర్శించారు.

శ్రీమతి నాగరత్నమ్మ, సంజీవరెడ్డి, శ్రీమతి కృష్ణవేణీ సంజీవయ్య, శ్రీమతి రాఘవమ్మ, బ్రహ్మానందరెడ్డి యీ ప్రదర్శనలకు సంబంధించిన బహుమతులు నిర్ణయించారు. శ్రీమతి కృష్ణవేణీ సంజీవయ్య బహుమతి ప్రదానం గావించారు.

కార్యదర్శిని శ్రీమతి రాధాసుబ్రహ్మణ్యం వందన సమర్పణతో సభ ముగిసింది. (ప్ర.వి)

.....

జాతీయ ఉత్పాదన సంస్థకి 34 లక్షల అమెరికా సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

జాతీయ ఉత్పాదన సంస్థ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)కు అమెరికా 34 లక్షల రూపాయల గ్రాంటు యిచ్చింది. భారత ప్రభుత్వం అమెరికా సాంకేతిక సంస్థ (టిసియం) మధ్య నేడు సంతకాలు జరిగిన ఒక ఒప్పందం పరంగా జాతీయ ఉత్పాదన సంస్థకోసం అమెరికన్ సాంకేతిక సలహాదారులు జీతనాతాలకూ, ఇండస్ట్రియల్ సేఫ్టీ పరికరాలు, పుస్తకాలు, ఫిలిముల, ఫిలిమ్ స్ట్రిప్స్ సరఫరాకుగాను 4,05,395 డాలర్లు (19,00,000 రూపాయలు) సహాయం సమకూరుతుంది. ఈ మొత్తంలోని 2,93,395 డాలర్లు విదేశ ద్రవ్యంలోనూ తతిమ్మా సొమ్ము రూపాయలలోనూ ఇస్తారు. ఇదిగాక 3,10,500 డాలర్లు (14,80,000 రూపాయలు) 50 మంది భారతీయులు, 15 భారతీయ ప్రొడక్టివిటీ బృందాలు (ఒక్కొక్క బృందంలో 10 మంది ఉంటారు) విదేశాలలో శిక్షణ పొందటానికి అవసరమైన సౌకర్యాలకు ఖర్చుపెడ్తారు.

ఈ ప్రొడక్టివిటీ కౌన్సిల్ 1958లో స్థాపించబడిన దాటినుంచి ఇంతవరకు అమెరికా ఈ సంస్థకు 75 లక్షలరూపాయలు గ్రాంటు యిచ్చింది. ఈసంస్థ ఉత్తమ సాంకేతిక పద్ధతులు, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు కార్మికులు పెట్టుబడిదారులమధ్య సత్సంబంధాలు నెలకొల్పటంద్వారా పారిశ్రామికోత్పత్తులు పెంపొందించటానికి దేశవ్యాప్త ఉద్యమం సాగిస్తున్నది. న్యూఢిల్లీలోని ఈసంస్థ కేంద్ర కార్యాలయంలోనూ, దేశంలోని 15 ముఖ్య పారిశ్రామిక నగరాలలోని ప్రాంతీయ కార్యాలయాలలోనూ నిపుణులైన సిబ్బంది ఇందుకు కృషి చేస్తున్నది. ఆధునిక యంత్రాగారాల నిర్మాణంద్వారానూ పనివాళ్ళ పని క్రమాన్ని మార్చటంద్వారానూ వైకల్యపు మొదలు టేబుల్ ఫ్యాన్ల వరకూ వస్తువుల ఉత్పత్తిని పెంచటం ఎలాగో ఈ నిపుణులు చూపెట్టగలుగుతారు.

ఇప్పటికే మొత్తం 12 ప్రొడక్టివిటీ బృందాలను ఉన్నతి శిక్షణ నిమిత్తం విదేశాలకు పంపించటం జరిగింది.

హిందూ దేవాదాయాల కమీషను

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

భారతదేశంలోని హిందూ దేవాదాయాలకు చెందిన కొన్ని విషయాల గురించి విచారించటానికి దిగువ సభ్యులతో కేంద్ర ప్రభుత్వం ఒక కమీషనును నియమించింది.

డా॥ సి. పి. రామస్వామి అయ్యర్ (అధ్యక్షుడు), శ్రీ మహావీర్ ప్రసాద్, (అడ్వొకేట్ జనరల్, బీహార్, పాట్నా), శ్రీ శంకర్ శరణ్, (రిటైర్డు జడ్జి, అల్లాబాదు హైకోర్టు), స్వామి హరిహరానందానంద్, (కార్యదర్శి, భారత సాధు సమాజం), శ్రీ పి. కామేశ్వరరావు, (మద్రాసు హిందూ దేవాదాయాల బోర్డు రిటైర్డు కమీషనర్).

ఈ కమీషను విచారించే అంశాలు ఇవి:

హిందూ దేవాదాయ సంస్థల సామాన్య పరిశీలన, వాటిలో ప్రజా సంస్థలుగా వెటిని భావించాలన్న సూచనలు; హిందూ దేవాదాయ సంస్థలు నిర్వహించబడుతున్న విధానం విచారణ, వచ్చే ఆదాయాలను యే విధంగా వినియోగిస్తున్నదన్న పరిశీలన ఈ సంస్థల నిర్వహణకు ఆదాయాల వినియోగానికి తగిన సూచనలు; ముఖ్యంగా యీ సంస్థలకు నిర్వాహకులను ఏ రీతిగా ఎన్నుకునేదీ, వారసత్వమా లేక నియామకమా లేక ఇతరంగానా అనే విషయంమీద విచారణ; ఆయా సంస్థలకు నిర్వాహకులుగా యేర్పరచటంలో ఇవుడున్న పద్ధతులు సంతృప్తికరంగా వున్నయ్యా లేదా అన్న దానిపై విచారణ. లేకపోతే సరియైన సూచనలు.

ఈ కమీషను తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి 1960 సెప్టెంబరు 30 వ తేదీనాటికి అందజేయాలి.

పని ప్రారంభించబడిందని కమీషను కార్యదర్శి ప్రకటిస్తున్నారు. సిక్కు సంస్థలను కమీషన్ విచారణ నుంచి మినహాయింపు జేశారు. ఇతర హిందూ దేవాదాయ సంస్థలన్నీ, వీరశైవ, లింగాయత్, కబీర్, పంథీస్, బౌద్ధు, జైన, బ్రహ్మమతం అనుయాయులు, ప్రార్థనా, ఆర్యసమాజ్, నిర్మల్, ఈ విచారణక్రిందికి వస్తాయి. హిందూ దేవాలయాలు, మఠాలు, (పర్సిస్తన, భక్తస్థుత్తు) నిర్వహణలో, ఆదాయాల వినియోగంలో ఇతర వీటికి సంబంధించిన అన్ని విషయాల పట్ల ఆసక్తిగల పౌర సంస్థలు, వ్యక్తులు వారి అభిప్రాయాలను మరో రెండు మాసాలలోగా కార్యదర్శి, హిందూ దేవాదాయాల కమీషన్, లా మంత్రిత్వశాఖ కొత్త ఢిల్లీకి అందజేయవచ్చు కమీషను ముందు సాక్షులుగా విచారించబడటానికి వారు ఇష్టపడుతున్నట్లయితే ఆ విషయాన్ని కూడా తెలియపరచాలి.

నల్లగొండలో సహకార ఉద్యమ వ్యాప్తి

రాష్ట్ర ప్రభుత్వంచే రు. 1.30 కోట్ల మంజూరి

నల్లగొండ, ఏప్రిల్ 12

1960-61 సంవత్సరంలో నల్లగొండ జిల్లాలో సహకార ఉద్యమ అభివృద్ధి క్రింద వివిధ పథకాలను నిర్వహించుటకుగాను రాష్ట్ర ప్రభుత్వము రు. 1.30 కోట్లను కేటాయించినది.

1961 సంవత్సరాంతం వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో సహకార పరపతి సంఘాలేర్పడాలని, మరియు 64 వేల మందిని సహకార ఉద్యమం క్రిందికి తేవాలని ఉద్దేశింపబడినది. సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకుగాను ఈ సంవత్సరంలో రెండు కొత్త సహకార సంఘాలను ఏర్పరచదలిచారు.

ఈ యేడు 2 వందల సహకార సభ్యులకు, 6 వందల పంచాయత్ దార్లకు, 80 కార్యకర్త సభ్యులకు సహకార సిద్ధాంతాలు మరియు వాని ఆచరణలో శిక్షణ యిచ్చుటకు కార్యక్రమం చేయబడినది. పూర్వ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ, గిడ్డంగుల నిర్మాణము, సెంట్రల్ బ్యాంకులు వాటాల సేకరణ మొదలగునవి సహకార పథకంలో చేర్చబడినవి.

594 గ్రామాలకు కలిపి 57 కొత్త సంఘాల స్థాపనద్వారా బ్లాక్ బాంధవాలలో ఈ యేడు (1959-60) చెప్పుకోతగ్గ అభివృద్ధి జరిగినది.

లేఖావళి

'ఎస్. ఎస్. ఎల్. సి.' సోషల్ పేపరు సేవరు (పార్టు I)

ఆర్యా!

ఈ పరీక్ష పేపరుచూస్తే విద్యార్థులకు మార్కులు తక్కువవచ్చే పద్ధతి ఎలానా అని బాగా ఆలోచించి యిచ్చినట్లు కనబడుచున్నది. చాల పరకు ప్రశ్నలు సగంవరకే అర్థమయ్యేటట్లున్నవి. మిగతా సగం కష్టపడి అర్థంచేసుకుంటేగాని అర్థముకాకుండా యున్నవి. స్కూలు ఫైనల్ విద్యార్థి స్థాయికి మించియున్నాయి. మొదటి ప్రశ్నలో రెండవభాగం విద్యార్థి స్థాయికి మించింది. రెండవ ప్రశ్నలో ఆక్బరుకు "భారత జాతీయపిత" అని యిచ్చిన కైటిలు పరీక్షలలో సామాన్యముగ యిచ్చేదిగాదు.

4 ఒక వాక్యము అడిగి, దానితో నీవెంతవరకు ఏకీభవింతువు అనే ప్రశ్న కాలేజీ స్థాయికి వెళ్లన తరువాత అడుగవలసినదే కాని హైస్కూలు స్థాయి విధానము అని అభిప్రాయపడుచున్నాము. దీనికి 4 వ ప్రశ్న ఉదాహరణ. 7 వ ప్రశ్నకు యిచ్చే జవాబు ఎంతవరకు వ్రాయాలి? పూర్తి జవాబును నిర్ణీత కాలములో విద్యార్థి వ్రాయగలడా? మన రాజ్యాంగమును సాంగోపాంగముగా చదివి దానిని విమర్శనా దృష్టితో వ్రాయాలి.

8 వ ప్రశ్నలో "జ్యుడిషియరీ"కి తెలుగులేదా? విద్యార్థికి తెలిసేదెలాగు? ఇదికూడ చిన్న ప్రశ్న కాదు.

9 వ ప్రశ్నకు జవాబు విద్యార్థులకు అందుబాటులోలేదు.

12 వ ప్రశ్నలో "పారిశ్రామిక విప్లవము" అనే మాటయిచ్చి విద్యార్థులను తికమక చేసినారు. పారిశ్రామికాభివృద్ధి అంటే బాగుండేదేమో?

15 వ ప్రశ్నకు జవాబు ఏమి వ్రాయాలో విద్యార్థికి తెలుస్తుందా? ఈ పేపరు ఉపాధ్యాయులకు కూడ కష్టముగాయున్నదని వింటున్నాము. వేలమంది విద్యార్థులకిచ్చే పరీక్షా పత్రమును చాల జాగ్రత్తగా ఆలోచించి యివ్వాలి. తిక్కువవస్తే కొన్ని మార్కులు కలుపుతారా అనేది తాత్కాలిక ఉపశమనంగా కనిపిస్తుంది. కాని నిజంగా విద్యార్థులు చాలమంది దెబ్బతింటారు. ఇటువంటి ప్రశ్న పత్రములు యికముందు యివ్వకుండాను, యిప్పుడు పేపరువలన కలిగే నష్టము విద్యార్థికి కలుగకుండాను చూడవలసిన బాధ్యత ప్రభుత్వమెంతైనా యున్నది. ఇట్లు

ఎల్. చిరంజీవిరావు

ప్రిన్సిపాల్, విజయ ట్యుటోరియల్ కాలేజి, విజయవాడ.

ఎక్సటెంటిస్ ఫీల్డు అసిస్టెంట్లు

కేంద్రసమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

సమాజాభివృద్ధి రంగంలో శిక్షణ కార్యక్రమంలో పనిచేస్తున్న ఉద్యోగులూ, అనధికారులూ, తదితర సహాయకులూ సన్నిహిత సహకారంతో పని చేసేటట్లు చూసేందుకుగాను 11 మంది ఎక్సటెంటిస్ ఫీల్డు అసిస్టెంట్ల జట్టును మొదట్లో ఆరు మాసాలకు యేర్పాటు చేస్తున్నారు.

గ్రామీణ విద్యాసంస్థలలో పట్టభద్రులయిన వారిలోంచి వీరిని ఎంపికుంటారు. ఒక వైపున రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర సమాజాభివృద్ధి, సహకారమంత్రిత్వశాఖని, మరో వైపున అనధికార శిక్షణ సంస్థల కార్యక్రమాల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు వీరు తొడ్పడతారు. గ్రామాభివృద్ధి కృషిలో యీ యువ పట్టభద్రులకు అనుభవపూర్వక శిక్షణ యిస్తారు.

16 లక్షల మంది పాంచాలకూ, 5 లక్షలమంది యువ నాయకులకు, 5 లక్షలమంది స్త్రీ కార్యకర్తలకు, బ్లాక్ స్థాయి పంచాయతీ సమితుల తాలూకు 2 లక్షల మంది సభ్యులకూ, 1న్నర లక్షలమంది పంచాయతీ కార్యదర్శులకూ శిక్షణ సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధికార, అనధికార సంస్థలతోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వాలే అమలు జరుపుతున్నాయి.

ఈ జట్టు సభ్యులు శిక్షణ శిబిరాలనుసందర్శించి వారికైనదినసమస్యలను పరిష్కరించడంలోసహాయపడతారు.

వివిధ రాష్ట్రాలలో పంచాయతీరాజ్ పథకం అమలు చేయుతూవుండడంతో అనధికారుల శిక్షణ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాముఖ్యం వచ్చింది. పంచాయతీలు, పంచాయతీ సమితులూ సేకరించు గ్రామ ప్రాంతాల సాంఘిక, కార్యక్షేత్రాభివృద్ధి కృషిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ దాతల జీవిత చరిత్రల సేకరణ

భారతీయ సంస్కృతి ప్రచారక సమితి సంకల్పం

ఆళ్ళగడ్డ, ఏప్రిల్ 12

భారతీయ సంస్కృతీ ప్రచారక సమితి ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ సందలి దాతల జీవిత చరిత్రలను సేకరణకుగాను కార్యకర్తల సమావేశమునకు స్థానిక హైస్కూలు తెలుగు పండిట్ శ్రీ బి. లక్ష్మణరాజు అధ్యక్షతన జరిగింది. తాలూకా భారత సేవక సమాజ్ కన్వీనరు డా॥ కె.ఆర్. వెంకటాద్రిరావు సభను ప్రారంభించారు.

ఆంధ్రదేశమున మొదటినుండియు దాతలైనవారు కొల్లలు కొల్లలుగానున్నారు. వీరందరు దేశపు పురోభివృద్ధిగోరియు, మానవ సమాజాభివృద్ధిని దలంచియు ఉదార హృదయులై పవిత్రకార్యముల కొరకు దానములు చేసియున్నారు. ఆ మహామహుల త్యాగబలముచే ఆయా ప్రాంతములన్నియు కొంతవరకు ముందుకువచ్చియున్నవి. ఆకలిగొన్నవారికి అన్నదానముచేయుట బావుల త్రవ్వించుట చెరువుల మరమ్మతు చేయుట, పండ్ల తోటలు వేయించుట తీర్థయాత్రా స్థలములందు అన్నసత్రం వసతి గృహములు నిర్మించుట, ఎడారి ప్రదేశములందు నీటి సౌకర్యము కలుగజేయుట, దేవాలయములు నిర్మించుట మానవుల జ్ఞానాభివృద్ధినిలోంచి వేద పాఠశాలలు, ఉన్నత విద్యాలయములు, కళాశాలలు, సాంకేతిక విద్యాలయ నిర్మాణములకు దానమొసంగుటయు జరిగియున్నవి. నేటికిని జరుగుచున్నవి. అట్టి మహామహుల చరిత్రలు సేకరించమనే నవి కాలగర్భమునలీనమై పోవుచున్నవి. తోటిమానవాభివృద్ధికి పాటుపడిన వీరి చరిత్రలు సంస్కరించుట ప్రతిఆంధ్రులకర్తవ్యమైయున్నది. మనసాంస్కృతి ప్రచార సేవాసమితి అట్టి విస్మృత దాతల పుణ్యచరిత్రల సేకరణకు పూనుకొనుట ముదావహము.

అధ్యక్షులు ప్రసంగించుచు నిట్లు చెప్పిరి. దేశముకొరకు ప్రాణధనములు నర్పించిన దేశనాయకులకు చరిత్రలో నెంతస్థానముగలదో పుణ్యదాతలకును అంతస్థానముగలదు. తరువాత పైచరిత్ర సేకరణకు కార్యకర్తలుగా నీ క్రింది వారినెన్నుకొనబడిరి. గౌరవాధ్యక్షులు ఆర్. వి. శేషాద్రి, అధ్యక్షులు బి. లక్ష్మణరాజు, కార్యదర్శి డా॥ కె.ఆర్ వెంకటాద్రిరావు.

ప్రజాహితముకు దానము చేసిన వారి చరిత్రలు దయచేసి తెలిసిన వారందరు ఈక్రింది చిరునామాకు పంపవలసిందిగా వీరు ఒక ప్రకటన చేశారు.

విద్వాన్ బి. లక్ష్మణరాజు సీనియర్ తెలుగు పండితులు పరిషత్ హైస్కూలు ఆళ్ళగడ్డ పోస్టు: కర్నూలుజిల్లా.

.....

కొవ్వూరులో కావ్య గోష్ఠి

కొవ్వూరు, ఏప్రిల్ 12

స్థానిక సామాన్య మండలి ఆధ్వర్యాన ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ భవనంలో ఉగాది నాడు కావ్య గోష్ఠి జరిగింది. శ్రీ కేశిరాజు వేంకట నృసింహ అప్పారావు (సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు) అధ్యక్షత వహించారు. భాషాప్రవీణ, శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య (తెలుగు పండితులు, అత్తిలి హైస్కూలు) తమ రచనలను, తాము క్రొత్తగా రచిస్తున్న "శ్రీ గౌతమీపుత్ర శాతకర్ణి" అనే కావ్యంనుండి కొన్ని భాగాలనూ గానం చేశారు.

అనంతర

అదనపు కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 14 గురువారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము గనులలో పనిచేసే కార్మికులకు నష్టపరిహారము ప్రసంగము శతక పఠనము సినీగీత్, 1-00 స్త్రీలకార్యక్రమం (ఉర్దూ) ముషాయిరా, 1-30 జీనత్ బేగమ్: తుమ్రీ, 1-50 తె.వా, 2-00 జీనత్ బేగమ్: దాదా, 2-10 ఉ వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన,ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 మరాఠీ లోతలకు, 7-00 తె-వా, 7-15 ఘజల్ 7-30 పీటితో మహాలిక్కు:నాచెప్పులు ప్రసంగము, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విరామ సంగీతము, 8-45 తయా జీన్ కిన్ ఆంగ్ల ప్రసంగం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ రూపక కార్యక్రమము "భామకలాపం" (ఢిల్లీనుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

48.0ఉ మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 టి.వి విశ్వనాథన్, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి.వి. విశ్వనాథన్, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం.వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని: హనుమత్ స్తుతి, 7-00 తె- వా, 7-15 మున్నంగి ఆంజనేయులు: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ 9-00ఆం-వా, 9-15 హిం-వా, 9-30 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదునుండి రిలే), 1-00 రుద్రరాజు సుబ్బరాజు, 1-30 మున్నంగి ఆంజనేయులు: నాదస్వరం 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే, 8-40 రుద్రరాజు సుబ్బరాజు, 9-00ఆం. వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ రూపక కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేటి రాత్రి

రాజేశ్వర్ - సికింద్రాబాదు.
ఆటలు: 6-30, 9-30 [illegible]
అక్కి - మిర్యాలగూడ.
[illegible]
(Nima)

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 12
(పల్లా ఒక్కంటికి 120 తేర్లు)

దొడ్డు బియ్యం	60-0-0 64-0-0
సెంబర్ [illegible]	58-8-0 63-0-0
సాంబ సా॥	
కొత్తసాంబస్లు	69-0-0 75-0-0
నూకలు	33-0-0 47-0-0
సరంగల్ సాం సా॥	63-0-0 69-8-0
కందులుపెద్దవి కొ॥	51-0-0 53-8-0
కందులుచిన్నవికొ॥	45-0-0 48 8-0
మినుములు	51-0-0 54-0-0
పెసగలు	41-4-0 41-12-0
తెల్లం	55-0-0 68-0-0
పెసళ్ళు కొ॥	49-0-0 51-0-0
తెల్లజొన్నలు	45-0-0 47-0-0
పచ్చజొన్నలు	40-0-0 42-8-0
మిరపకాయలు	190-0-0 260-0-0
పసుపు	97-0-0 99-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0 12-8-0
చింతపండు కొ॥	67-0-0 98-0-0
నల్లవులువలు	86-8-0 87-4-0
తెల్లనువ్వులు	100-0-0 115-0-0
సజ్జలు	41-0-0 44-0-0
పెద్ద కందిపప్పు	75-0-0 78-0-0
చిన్న కందిపప్పు	63-0-0 65-0-0
పెసగపప్పు	51-0-0 51-4-0
పెసరపప్పు	69-0-0 70-0-0
మినుప పప్పు	70-0-0 71-0-0
ఆముదాలు	70-8-0 72-0-0
లంకపిండి	46-0-0
ఇలాతికాయ సి॥	73-0-0 75-0-0
యెర్రనువ్వులు	90-0-0 101-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0 53-0-0

(12 తేర్ల బుగుము)

అల్లం	10-8-0 10-8-0
యెల్లిగడ్డ	5-8-0 7-0-0
పల్లుసూనె	19-10-0
ఆలుగడ్డ	4-0-0 4-2-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును. తెప్పించుకో వచ్చును

శుభవార్త!

కుష్ఠు, బొల్లి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు, నపుంసకులు, నవజీవనము, జీవితానందము కొరకు వాల్తేరులోని శ్రీయోగాశ్రమమునకు మరలుడు.

వివరములు కోరువారు 0-12-0 పంపిన ఆశ్రమనివేదిక సంపబడును.

నగరవార్తలు

పెన్షన్ కమ్యూటేషన్

పెన్షన్ కమ్యూటేషన్ నిబంధనల క్రింద పెన్షన్ పంపిణీ అధికారులు పెన్షన్ కమ్యూటేషన్ కోసం దరఖాస్తులు పెట్టుకునే ప్రభుత్వ పెన్షనర్లు నుంచి దరఖాస్తులు సంవత్సరం పొడుగూ వస్తుండేనా స్వీకరిస్తారు. ఇందులు కాలపరిమితిగాని బడ్జెటులో పరిమితిగాని లేదు గాబట్టి దరఖాస్తులు ఎల్లప్పుడూ తీసుకోబడతాయి. అందు చేత త్వరపడకపోతే మన పనులు గావన్నట్టు పెన్షనుదారులు దరఖాస్తులను హడావుడిగా పంపనవసరంలేదు. అత్యావసరమయితే తప్ప తమ పెన్షన్లను కమ్యూటేట్ చేసుకోవద్దని కూడా సలహా ఇవ్వబడింది. నియమిత నిబంధనల క్రింద అంటే వైద్య పరీక్ష వగైరా సరతులను సంతృప్తి పరచిన యెడల వారు అగ్రత కలిగినంతమేర కమ్యూటేషన్ ఎప్పుడైనా ఇవ్వబడుతుంది.

జిల్లాలకుపోయే ఆర్. టి. సి. బస్సులకు అడ్వాన్సు బుకింగ్

ప్రయాణీకుల సౌకర్యంకోసం సిటీ బస్సు స్టేషనులో 18-4-60 నుండి బుకింగ్ ఆఫీసులు తెరువబడుతాయి. దిగువ రూట్లలోని బస్సులు టైటుదేరే వేళకు అరగంటముందు టికెట్లు ఇవ్వబడతాయి.

హైదరాబాదు - సంగారెడ్డి - జోగిపేట-ఎల్లారూరు- రాయపల్లి - నారాయణఖేడ్-నిజాం సాగర్ 27, 27ఎ, 27బి, 27సి, హైదరాబాదు-సంగారెడ్డి-జహీరాబాదు 127, హైదరాబాదు-సిద్దిపేట - కరీంనగరం 133, హైదరాబాదు- సదాశివపేట - మోమినపేట-వికారాబాదు 133/135, హైదరాబాదు - రాయచూరు 10/11/12, హైదరాబాదు - దేవరకొండ - నాగార్జున సాగర్ 138, హైదరాబాదు - షాద్‌నగర్-పుర్గి- యాదగిరి 10/147/143, హైదరాబాదు - విజయవాడ - మచిలీపట్నం, హైదరాబాదు - అదిలాబాదు హైదరాబాదు-ఎల్లారెడ్డి 130, హైదరాబాదు - గుంటూరు, హైదరాబాదు - మహాబూబునగరం [illegible] నారాయణపేట 10/11/140.

ఇంకా ఇతర సమాచారం కావాలంటే సిటీ బస్సు సెంట్రల్ [illegible] నుండి [illegible] నెం. 51[illegible] సంప్రదించండి.

దుకాణదారులకు జరిమానా

1951 హైదరాబాదు దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టం క్రింద హైదరాబాదు నగర మేజిస్ట్రేటు దిగువ దుకాణదారులకు జరిమానా విధించారు

శ్రీ మహ్మద్ ఉస్మాన్, ఇండియన్ మెకానికల్ వర్క్స్, మాంబాగ్, జరిమానా రు. 10 లు, ధర్మయ్య పెరళాల, జాంబాగ్, జరిమానా రు 6 లు, నార్ల సత్యనారాయణ, నార్ల జగదీశ్వరయ్య, కిరాణా పాపు, గౌలిగూడ,జరిమానా రు.12లు, ఫతేపాలుల్లాఖాన్, రిక్షా, సైకిల్ పార్టు, గౌలిగూడ రోడ్డు, జరిమానా రు. 10 లు, కిషన్‌లాల్, కిరాణా దుకాణం, నాంపల్లి, జరిమానా. రు. 15 లు, విశ్వనాథ గుర్రప్ప, కిరాణా దుకాణం,నాంపల్లి,జరిమానారు. 15లు

కార్మిక సంఘాల నమోదు

దర్జీ పనివారల సంఘం, గోవింద రాజులు మార్కెటు, విజయవాడ-2, 1926 వ సం.పు భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు ఎ. జబ్బార్, పి. ప్రసాద్ గారలు వ్యవహరిస్తారు. ఈస్టు కోస్టు ఫుడ్ ప్రొడక్ట్సు ఉద్యోగుల, పనివారల సంఘం పై చట్టం క్రింద నమోదు చేయబడింది. శ్రీయుతులు ఎం. వెంకటరాజు, పి. సోమసుందరరావుగారలు యీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

సికింద్రాబాదులో వేదసభలు

1 మే నుండి 14 మే వరకు సికింద్రాబాదు నెం. 10, పద్మారావు నగర్‌లో (వాకర్ టౌన్) శ్రీ శాస్వాస్వాజ్య విహార్‌లో జగద్గురు శంకర జయంత్యుత్సవాంగ భూత స్వాయుజ్య రాజవిద్యా విశ్వ విద్వత్ పరిషత్ ద్వితీయ వార్షిక సమావేశము జరుగును. భారతదేశము నలుమూలల నుండి పండితులు ఈ సభలలో పాల్గొనెదరు. మే 14 న బహిరంగసభ పండిత సన్మానములు జరుగును.

ఇద్దరు మిల్లు డైరెక్టర్లకు గాయాలు

కోయంబత్తూరు, ఏప్రిల్ 12 ఉదుమల్‌పేట పళని అందవార్ మిల్లు డైరెక్టర్లు రుద్రప్పన్, విద్యాసాగర్ నిన్న మిల్లు షేర్ హోల్డర్ల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటుండగా కాలబడినారు. వీరిద్దరు కోయంబత్తూరు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తేలబడినారు.

విశ్వదాత వర్ధంతికి ప్రత్యేక పోస్టు బిళ్లలు

ఆంధ్ర నాయకులు గౌరవం

దక్కించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సూచన

కర్నూలు, ఏప్రిల్ 12

శ్రీ కళోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు వర్ధంతి సందర్భంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్యమాట్లాడుతూ వారి ఆశయాలను ఆచరణలో పెట్టే బాధ్యత ప్రతి ఆంధ్రునిపై నున్నదని తెలుగులో పత్రికలు వెలువరి చేసుకున్నవారే కర్తలని ప్రకటించారు.

జిల్లా కాంగ్రెసుసభ్యుడు శ్రీ ఎస్. వి. శేషాద్రిప్రసంగిస్తూ విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మృతిచిహ్నంగా తంతితపాలా శాఖవారు కనీసం వర్ధంతి సందర్భంలో "స్టాంపులు" ముద్రించి ఉంచే బాగుండేదన్నారు. నిజంగా ఆంధ్రనాయకులు ప్రకాశం, పొట్టి శ్రీరాములు లాంటి వారివి "స్టాంపులు" ముద్రించేలాగా మనప్రభుత్వం కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. (మా. వి.)

భూమి సేకరణ, అభివృద్ధి

7 రాష్ట్రాలకు రూ. 88 లక్షల ఋణాలు మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిలు 12

కేంద్ర వర్క్సు, గృహనిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖవారి భూమి సేకరణ అభివృద్ధి పథకంక్రింద 7 రాష్ట్రాలకు భారత ప్రభుత్వం రూ. 88 లక్షల రుణాలు మంజూరు చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 8 25,000 ఋణం యిస్తారు.

ఈ రుణాలను 10 వాయిదాలలో తీర్చవలసి ఉంటుంది. రుణంపై ఏడాదికి నూటికి 4 రూ. వడ్డీ వసూలు చేస్తారు.

శ్రీ హనుమాన్ జయంతి

హైదరాబాదు, ఏప్రిల్ 12

స్వస్తిశ్రీ శార్వరినామ సంవత్సర చైత్రశుక్ల పౌర్ణమి సోమవారం సరియగు తేది 11 ఏప్రిల్ మొదలు చైత్రి కృష్ణ 3 గురువారం దివి 14 ఏప్రిల్ వరకు పాతాళ ఆంజనేయస్వామి దేవాలయం కామాటిపుర దేవగాన్ మూడ్ బావిలిలో ఆంజనేయ జయంతి మహోత్సవము జరుగును. 11వ తేదీన రాత్రిరథోత్సవం, అంకురార్పణోత్సవ జరిగాయి. నేటి రాత్రి సంగీత కార్యక్రమం సినిమా ప్రదర్శనలు జరిగాయి. 13 వ తేదీ రాత్రి 7 గం॥ దోపిడిరాజు సినిమాసమాచారశాఖవారిమాసినిప్రదర్శనం 14నరాత్రి ఆరోగ్యశాఖ వారి సినిమాప్రదర్శనముపర్యాటయ్యాయి. సి

నూతన సచివాలయ భవనాలు

వచ్చేవేలలో శ్రీపంత్ శంకుస్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 12

[illegible] ప్రభుత్వ సచివాలయపుశాఖ భవనాల్లో [illegible] రోడ్డు ప్రక్కన కొత్త ప్రదేశంలో వచ్చే [illegible] శ్రీ పంత్ ప్రధానమంత్రి [illegible] శంకుస్థాపన చేస్తారు. ప్రస్తుత సచివాలయ కార్యాలయాలన్నీ [illegible] ప్రభుత్వం నిర్మించిన తాత్కాలిక భవనాలలోనే పనిచేస్తున్నాయి.

ఈ కొత్త సచివాలయ భవనాల నిర్మాణానికి యీయేడాది బడ్జెటులో 20 లక్షలు కేటాయించారు. వాని మొత్తం భవనాలన్నీ నిర్మించడానికి కోటికిపైగా అవుతుంది.

అన్నిశాఖల అధిపతుల కార్యాలయాలను ఒక్కచోట నిర్వహించాలన్న తలంపుఉన్నందున ప్రస్తుతసచివాలయం ఉన్న భవనాల్లోకి అన్నిశాఖల అధిపతుల కార్యాలయాలను మారుస్తారు కొత్త సచివాలయ భవనాలు ప్రస్తుత భవనాల ప్రక్కనే నిర్మింపబడతాయి.

ఆదర్శ గ్రామం రంగారెడ్డిగూడెం

మహబూబునగర్, ఏప్రిల్ 12

షాద్‌నగర్‌కు దక్షిణమునఉన్న ఆదర్శ గ్రామం రంగారెడ్డిగూడలో జపాను పద్ధతిని వ్యవసాయాన్ని ప్రవేశపెట్టి అధిక పంట పండించబడుచున్నది. ఈ పద్ధతిలో సాగుచేయడం వల్ల ప్రతిరైతు ఎకరానికి రు. 60 నుండి 70 వరకు అదనముగా లాభపడ్డట్టు అంచనా చేయబడినది. పంటల పోటీలో శ్రీ రవీంద్రారెడ్డిని "ఆదర్శ రైతు"గా ప్రకటించారు. 40 నుండి 50 వరకు గుడిసెలు కలిగిన పూర్వపు పుల్లమద్దే ఈ రంగారెడ్డి గూడ.

15-4-60 (శుక్రవారము) మ॥ 3-00 గం॥
గొప్ప ప్రారంభము

విజయా పిక్చర్స్ వారి
మహత్తర పౌరాణిక చిత్రము:

* మహాలక్ష్మి మహిమ *

(తెలుగు) (మత్స్యావతార్)

తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, ఉల్లాస్, ఎస్. ఎన్. త్రిపాఠి.
నృత్య దర్శకత్వం: రాఘవన్ నాయర్.

రాయల్ & చిత్రా
హైదరాబాదు, సికింద్రాబాదు.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

15-4-60 (శుక్ర) మ॥ 12-30
ప్యాలెస్‌లో ప్రారంభం

స్టార్‌ల్యాండ్ ప్రొడక్షన్స్

* డాకా *

తా॥ అశోక్‌కుమార్, నిరూప్‌రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, బద్రిప్రసాద్.
దర్శకత్వం: నానాభాయ్‌భట్.
సంగీతం: చిత్రగుప్త.
ఛాయాగ్రహణం: కే. పి. ఆర్యా.

ప్యాలెస్
హైదరాబాదు.
శుక్ర, శని, ఆదివారములు,
4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

రాజేశ్వర్
సికింద్రాబాదు.
శుక్ర, శని, ఆదివారములు,
3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

రాత్రి వినబడే కూత

ప్రజలు నిద్రిస్తున్నప్పుడుకూడా, రైళ్ళలో రాత్రింబవళ్లు నిర్విరామంగా పనిచేస్తూనే ఉంటాయి...
రాత్రివేళ, ఒంటరిగా మీలోలోగుతున్నట్టు దూరంనుంచివచ్చే కూత ఒకటి ఒక్కొక్కప్పుడు మీకు వినబడుతుంది—సరకులను, మనుషులను సుదూర గమ్యస్థానాలకు చేరవేస్తూ....
భారత రైళ్ళు నిర్విరామ కార్యనిర్వహణ చేస్తున్నందు కిది నిదర్శన.

రేవులను దేశాంతర్గత ప్రాంతాలలో కలుపుతూ, పరిశ్రమలకు ముడిపదార్థాలను సరఫరాచేస్తూ, తయారైన వస్తువులను అక్కడనుంచి తీసుకువస్తూ;
పంట అమ్ముకొనడానికి రైతుకు సాయంచేస్తూ ఉన్న—రైళ్ళలోపల దేశానికి చెందిన జాతీయ సంపదయైన కర్ర ఉత్పత్తి పంపిణీకి ఆధారపడి ఉన్నాయి.

అనుకూల వాతావరణంలోను, ప్రతికూల వాతావరణంలోను, నిప్పులు చెరిగే వేసవిలోగానీ, ఎముకలు కొరికే చలికాలంలోగానీ, నిరంతరం నడుస్తూ దాదాపు 7,500 రైళ్ల దేశ వ్యాపారాన్ని త్వరితగతిని నిర్వహిస్తున్నాయి; అవి ప్రతి ఒక్క రోజున 4,000,000 మంది ప్రయాణీకులను, 370,000 టన్నులకంటేగా సరకును చేరవేస్తున్నాయి.

భారత రైళ్ళు
ప్రజాసేవకు దేశాభివృద్ధికి

107
సంవత్సరముల రాష్ట్ర సేవలో



15-1-60 (శుక్ర) మ॥ 12-30 నుండి
జమ్‌ఖుద్ మహల్‌లో ప్రారంభము

గ్రామీణ నేపథ్యానికి దూరమైన అత్యుత్తమ కథావస్తువు.

డీలక్స్ ఫిలిమ్స్
"అప్నా హాథ్ జగన్నాథ్"

తా॥ కిషోర్‌కుమార్, సయీద్‌ఖాన్, నజీర్ హుస్సేన్, సవితాచటర్జీ, రషీద్ ఖాన్ అండ్ లీలాచిట్నీస్.

దర్శకత్వం: మోహన్ సైగల్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

ఒకే పర్యాయం:
జమ్‌ఖుద్ మహల్ — హైద్రాబాద్. అజంతా — సికింద్రాబాదు.
శుక్ర, శని, ఆదివారములు: 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
నవయుగ విడుదల.
(Trupix)

నేటి రాత్రి — నేటి రాత్రి

రసమయ కావ్య సృష్టికర్త కాళిదాసు రచనలకు జీవితానికి సంబంధాన్ని చూడండి.

తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూర్తి, కుచలకుమారి.

దీపక్ — హైద్రాబాదు. ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥
ప్యారడైజ్ — సికింద్రాబాదు. ఆటలు: 5-45, 9-30 గం॥

మరియు రామా - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి
సింధూ ఫిలిమ్స్ వారి
కవికాళిదాస్ (హిందీ)
తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, చటర్జీ, సప్రూ.
కమల్ — హైద్రాబాదు. మినర్వా — సికింద్రాబాదు
ఆటలు: 6-30, 9-30 గం॥
(Nima) శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

ఇంపైన 7 వ వారం
రౌతూ పిక్చర్స్ వారి
నిత్యకళ్యాణం పచ్చతోరణం
తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, జి. వి. ఎస్. శర్మ, రమణారెడ్డి.
రహత్ మహల్ & సెలెక్టు
ముషీరాబాదు. బొల్లారం.
ఆటలు: 6-00, 9-30 గం॥
మార్కండేయ- వరంగల్. 15-4-60 తిరందాజ్ - కరీంనగర్.
(Nima) — ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Publisedby N.NarothamReddy M. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad [A.P]

సహకార గృహనిర్మాణ పథకాల పురోభివృద్ధి

మధ్యాదాయంవారికిగాను ఈయేడు మరో రు. 15 లక్షల కేటాయింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 12

వివిధ పద్దుల క్రింద కేటాయించబడిన డబ్బును వినియోగించుట ద్వారా ఆంధ్రప్రదేశ్ సహకారశాఖకు చెందిన గృహనిర్మాణ విభాగమువారు తగు పురోభివృద్ధి కనబరచారు. 1959-60 సంవత్సరములో గృహనిర్మాణ పథకాల క్రింద ఆంధ్రకు, తెలంగాణాకు చెరి రు 20లక్షలు కేటాయించబడినవి. కాని తెలంగాణా ప్రాంతములో ఈ పథకము క్రింద సహాయాన్ని అభ్యర్థించిన వారంతగా లేకుండుటచే మిగిలిన రు. 9 లక్షలు ఆంధ్రకుమార్చబడ్డవి. సర్వవసానముగా గత సంవత్సరము రెండు ప్రాంతాలలో కలిపి రు. 40 లక్షలు ఖర్చుపెట్టబడవి. ఇదేకాలములో ఆంధ్రకు రు. 55.49 లక్షలు తెలంగాణకు రు. 82.27 లక్షలు ఋణాల రూపములో మంజూరు చేయబడినవి. 1959-60 సంవత్సరములో ఆంధ్రలో 224 తెలంగాణాలో 180 ఇండ్లు కట్టబడినవి. అవిభక్త మద్రాసు రాష్ట్రములో అమలులో ఉండిన "పట్టణ గృహ నిర్మాణ పథకము" గ్రామ గృహ నిర్మాణ పథకము" అనునవి ఆంధ్ర తెలంగాణా సమ్మేళనంతర్వాత రద్దు చేయబడినవి. ఈ విషయములోలోగాచేసినవాగ్దానాన్ని నిలబెట్టుకొనుటకు ప్రభుత్వమువారు మొదటి పథకము క్రింద రు.5.36 లక్షలను, రెండవ పథకం క్రింద రు. 30వేలను మంజూరు చేసినారు. మొదటి పథకంక్రింద పూర్తి డబ్బు, రెండవ పథకం క్రింద కేవలం రు. 27వేలు ఖర్చయినవి.

1960-61 లో మధ్యాదాయమువారికిగాను ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించ నున్నారు. కేంద్ర ప్రభుత్వముద్వారా జీవిత భీమాకార్పొరేషన్‌నుండి గైకొనబడిన రు. 104 లక్షలలో ఈ పథకము క్రింద ఈ యేడు రు. 15 లక్షలు ప్రత్యేకించ బడినవి.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

ముఖ్యమంత్రి శ్రీ దామోదరము సంజీవయ్య ఏప్రిల్ 15 వ తేదీమధ్యాహ్నం 2-35 గంటలకు విమానములో బయలుదేరి ఢిల్లీ వెడతారు. అచ్చట దక్షిణమండలి, జాతీయాభివృద్ధి మండలుల సమావేశాలలో పాల్గొని ఏప్రిల్ 18 వ తేదీ మధ్యాహ్నం 2-10 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

ఆర్థిక, న్యాయ శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి విజయవాడ వెడతారు. తరువాత భీమవరం, పాలకొల్లు, చిననిండ్రకొలను. తొకలపల్లివారి జనకాలని, కొవ్వూరు, కొత్తపేట, సకినేటిపల్లి (రాజోలు తాలూకా) అమలాపురం, తాడేపల్లి, గుంటూరు, నర్సారావుపేట, కుంకలగుంట, వినుకొండ, మైదవోలు, కారుచోల, వంకాయలపాడు, వరంగల్‌లను సందర్శించి ఏప్రిల్ 24వ తేదీరాత్రి 8గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 1960ఏప్రిల్ 14వ తేదీ సాయంత్రము 5 గంటలకు బయలుదేరి పోచంపల్లి వెళ్ళి అదే రోజు రాత్రి 8-15 గంటలకు నగరానికి తిరిగి వస్తారు.

లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఎక్సైజుశాఖామంత్రి శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ 1960 ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రము 6 గంటలకు బయలుదేరి పోచంపల్లి, వెడతారు, తరువాత నల్లగొండ, గుంటూరు, ఏలూరు, సాఖనేతిపల్లి నిడదవోలు, విజయవాడలనుకూడా సందర్శిస్తారు ఏప్రిల్ 21వ తేదీ ఉదయము 9-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు

ఉభయ పాకిస్తాన్‌లకు కొత్తగవర్నర్లు

కరాచి, ఏప్రిల్ 12

తూర్పు పశ్చిమ పాకిస్తాన్ లకు పాకిస్తాను కొత్తగవర్నర్ల నియమించినది. పాక్ అధ్యక్షుని క్యాబినెట్‌లో వ్యవసాయ ఆహారమంత్రిగా వ్యవహరిస్తున్న లెఫ్‌టినెంట్ జనరల్ ఆజమ్ ఖాన్ తూర్పుపాకిస్తాను గవర్నరుగాను పాకిస్తాను పారిశ్రామికాభివృద్ధికార్పొరేషను వైర్‌మెన్ నవాబ్ అమీర్ మొహమ్మద్ ఖాన్ పశ్చిమ పాకిస్తాను గవర్నరుగాను నియమింపబడినారు.

నిజామాబాదు డి- సి-సి- ఉపాధ్యక్షులు

హైద్రాబాద్, ఏప్రిల్ 12

నిజామాబాదు డి. సి. సి. అధ్యక్షులు కె. వి. గంగాధర్ బోధన్ ఎం. ఎల్. ఎ. శ్రీనివాసరావు మరియు విఠల్ రెడ్డిగారల ఉపాధ్యక్షులుగా నామినేట్ చేశారు. కార్యదర్శిగా రాజారాం నియుక్తంచేయబడినారు.

వృత్తుల ప్రాతిపదికపై సంఘటిత పడాలి

విజయవాడ వెనుకబడిన జాతుల సభలో లఘుపరిశ్రమల మంత్రి ప్రసంగం

విజయవాడ, ఏప్రిల్ 12

"మనం వెనుకబడిన జాతుల అభివృద్ధికై కృషి జరుపుకొంటుం చేకొందరు మన నాయకులు, పెద్దలు దీనికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా శోచనీయం వెనుకబడిన వర్గాలవారు ముందంజ వేయడానికై కులాలవారీగాక వృత్తుల ప్రాతిపదికపై సంఘటిత పడాలని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మొన్న రాత్రి ఇక్కడ జరిగిన విజయవాడ పట్టణ హరిజన క్రైస్తవ, వెనుకబడిన జాతుల, గిరిజనుల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సభకు ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు.

తర్వాత సభను ప్రారంభిస్తూ ఇంకాఇలాఅన్నారు నాకుకులాలులేవు ఆప్రాతిపదికమీదనే నేను నా కార్యక్రమంలో కృషిచేస్తూవచ్చాను. వెనుకపడిన జాతులవారు వారివృత్తులనుఅభివృద్ధిపర్చుకోవాలి. ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక క్షేత్రములలో కృషిసల్పాలి గాంధేయవిధానాలను అవలంబించాలి మన ప్రధానమంత్రి పుణ్యమా అని మనకు విద్యాసంస్థలలోనూ. ఉద్యోగాలలోను రిజర్వేషన్లు వుంచబట్టి మనం తలయెత్తుకు తిరగగల్గుతున్నాం ఉద్యోగులలో పెద్దఉద్యోగాలలోవున్నవారు, రాజకీయాలలో గొప్ప నాయకులూ కూడా ఇంకా కులాల తత్వంతో తమ తమ కులాలను ప్రోత్సహించిఉద్యోగాలివ్వడం గురించి లఘుపరిశ్రమల మంత్రి తన ఉపన్యాసంలో విమర్శించారు. తర్వాత ఆయన ప్రభుత్వము వెనుకబడినవారికి చేస్తున్న సహాయం వివరించారు. అనంతరం శాసనసభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు. పేట బావయ్య. మరువిళ్ళచిట్టి, వేముల కూర్మయ్య ప్రభృతులు తమవర్గాలకు దేశంలో జరుగుతున్న అన్యాయాలు వివరించారు.

ముఖ్యమంత్రి తర్వాత ప్రసంగిస్తూ వెనుకబడిన ప్రాంతాలవలెనే వెనుకబడిన జాతులనుకూడా అభివృద్ధిచేయడానికి కేంద్రం ఆంధ్రంకూడా కృషి చేస్తున్నదనీ, జవహర్‌లాల్ నాయకత్వాన దేశాభివృద్ధి సమానస్థాయిలో జరుగుతున్నదనీ పేదరికము ఎక్కడవున్నా ఒకటేనని అది బ్రాహ్మణులలోనైనా హరిజనులలోనైనా తొలగించివేయడమే కాంగ్రెసుప్రభుత్వ లక్ష్యమనీ ఈపేదరికనిర్మూలనలో అందరూ సహకరించాలనీ చెప్పారు.

మూసెసోరి విద్యాలయానికి శ్రీ అల్లూరి శంకుస్థాపన

"పిల్లలలో క్రమశిక్షణ ఏర్పడాలి దానికి విద్యాసంస్థలు కృషిచేయాలి" అని నిన్న ఉదయం విజయవాడ మాంటిసోరి పాఠశాలకు శంకుస్థాపన చేస్తూ సేద్య వ్యవహారాల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అన్నారు. ఆయన మాంటిసోరి పాఠశాలను చక్కగా నడుపుతున్న నిర్వాహకులను అభినందించి తన శాఖద్వారా తగిన సహాయం చేయగలనన్నారు. బందరు కాలవ ప్రక్కనవున్న పి. డబ్ల్యు. డి. స్థలంలో పున్నమ్మ తోటవద్ద ఈ స్కూలు కట్టడాలకు నిర్మాణం జరుగుతున్నది.

స్కూలు ప్రిన్సిపాలు శ్రీమతి వి. కోటేశ్వరమ్మ నివేదిక సమర్పించారు.

విద్యామంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభి రామారావు అధ్యక్షత వహించారు (స్వ.వి.)

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ సంగీత, నృత్య నాటకోత్సవములు

సికింద్రాబాద్, ఏప్రిల్ 12

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్వర్యాన, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం ఈ సంవత్సరం ఏప్రిల్ 29 వ తేదీనుండి మే 5 వ తేదీవరకు సికింద్రాబాదులో ద్వితీయ సంగీత, నృత్య నాటకోత్సవములు జరుపుటకు నిశ్చయించింది. ఈ ఉత్సవ సందర్భములో ప్రసిద్ధ కళాకారులచే సంగీత, నృత్య, నాటక ప్రదర్శనములే గాక, నాట్య విద్యాలయం వారిచే రెండు ఉత్తమ నాటకములు, ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నాటక సమాజములనుండి ప్రత్యేకంగా ఎన్నిక కాబడిన ఉత్తమ నాటకములు ఇతర వినోద కళారూపాలు కార్యక్రమంలో చేర్చబడినవి. ఎన్నికయిన నాటకముల పోటీలు మే 2, 3, 4 తేదీలలో జరుగుతాయి.

నాట్యసంఘమునకు అనుబంధింపబడిన ప్రతినాటకసమాజము ఉత్సవములలో ఒక నాటకమును ప్రదర్శించుటకు తామేలిఖించి దరఖాస్తు పంపవచ్చు. దరఖాస్తుతోపాటు నాటకపుప్రతిని, పాత్రధారులు, ఇతరసాంకేతిక వ్యక్తుల పేర్లను తెలుపుపట్టికను, ప్రవేశరుసుము 10 రూ.లను ఏప్రిల్ 22వతేదీలోగా నాట్యసంఘం, కింగ్సువే, సికింద్రాబాద్ కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను. పోటీకి నిర్ణయింపబడిన నాటకములుఆయాసమాజములవారికి ఏప్రిల్ 25వ తేదీలోగా తెలియచేయబడుతాయి ప్రదర్శనములకై నిర్ణయింపబడిన ప్రతి సమాజమువారికి ప్రదర్శనఖర్చులు, రానుపోను ఖర్చుల నిమిత్తం 300రూ.లు ప్రదర్శనముకాగానే ఈయబడును. ఉత్తమ నాటకానికి నాట్యసంఘం ట్రాఫీఇస్తారు. ఇతరబహుమతులేమీ ఉండవు.

ఎరువుల కొరతవల్ల అధికోత్పత్తికి దెబ్బ

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీద్వారా రాష్ట్రంలో రైతాంగం లాభపడగలదని ముఖ్యమంత్రి

కర్నూలు, ఏప్రిల్ 12

"అధిక ఆహారోత్పత్తి జరిగినప్పుడే దేశంలోదారిద్ర్యంపోయి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని" సంజామలలో గత వారం పంచాయతీ సమితి "మేళా" ఉత్సవాల సందర్భంలో ఏర్పాటుచేసిన పశు ప్రదర్శనమును ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెల్పారు.

"గ్రామాలాభివృద్ధికిప్రతివారుపట్టుదలతో, దీక్షతో, అహర్నిశలు నడుము కట్టుకొని పనిచేస్తే దేశం బాగుపడుతుందని ఆయన అన్నారు. గాంధీజీ కలలుకన్న రామరాజ్యంకోసమే పరిపాలనను వికేంద్రీకరించడం జరిగింది.

గ్రామాలాభివృద్ధికేపంచాయతీసమితులు ఏర్పరచినాము. కాని ముఖ్యముగా ఏ పనికైనా విజ్ఞానమవసరము. విజ్ఞానాభివృద్ధికి విద్యతోపాటు, సాంకేతిక విద్య అవసరమని కళాశాలలు ఏర్పాటు చేస్తూన్నాము. మన దేశం వ్యవసాయక దేశం, అందులో మన రాష్ట్రం అగ్రరాష్ట్రం. అయితే ఆహారకొరత మాత్రం తీరలేదు. దేశములో 1951 జనాభా ప్రకారం 35 కోట్లు జనాభా వుండేది. ఇప్పుడు 40 కోట్లు మించినది. అయితే భూమి మాత్రం పెరగడంలేదు. కాబట్టి ఎకరానికి 10 బస్తాలు పండించే రైతు, 20 బస్తాలు పండించే అవకాశము, అభిలాష, ఆసక్తితో ఆహార అధికోత్పత్తి చేయాలి. వ్యవసాయంలో అగ్రరాష్ట్రం, ఆదర్శ రాష్ట్రం ఆంధ్రరాష్ట్రమని ప్రతివారు చెప్పుతారు. కాని ఎరువులు, మంచి విత్తనాలు మనకు లభిస్తే యింకా ఎక్కువఉత్పత్తి కాగలదు. అందుకో ఎరువుల ఫ్యాక్టరీ రు. 33 కోట్లతో కొత్తగూడెంలో మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. సిందీ ఫ్యాక్టరీ నుండి సకాలంలో సరిపోయే ఎరువు మనకు రాకపోవడం వల్లనే మనము యింకా అధికంగా పండించలేకపోతున్నాము. ఎరువుల ఫ్యాక్టరీ ఉత్తర హిందూ దేశంలో వుండడము వల్లనే మనకు చాల కష్టంగా వున్నది అని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

ఈ సమావేశానికి శ్రీ వెంకేంటి వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు ప్రారంభంలో పంచాయతీ సమితి, పంచాయతీ బోర్డు, సహకార రూరల్ బ్యాంక్ స్వాగత పత్రాలు సమర్పించారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. రామారెడ్డి స్వాగతం తెల్పారు.

ప్లానింగ్ మంత్రి ప్రసంగం

సంజామల "మేళా" ను ప్రారంభిస్తూ ప్రణాళిక మంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథకాలలో అగ్రస్థానం అలంకరించడానికి కారణం ఆంధ్ర ప్రజానీకమంత ఐక్యతతో పనిచేయడమే"నని అన్నారు.

సంజామల గ్రామానికి మంచినీటి సదుపాయానికి రు. 30,000 ఖర్చు కాగలదని, అందులో నాల్గోవంతు పంచాయతీ భరించగలదని మిగతా ఖర్చు ప్రభుత్వం పెట్టాలని స్వాగత పత్రాల్లో కోరబడింది.

పంచాయతీ సమితులు ఏర్పాటు చేయడం పరిపాలనను వికేంద్రీకరించడము, ఆ నాడు ప్రభుత్వ ఉద్యోగుల దగ్గరికి మనంవెళ్ళి మన అవసరాలను అడిగే వారము. కాని ఈ నాడు మీదగ్గరికివచ్చి ప్రభుత్వోద్యోగులు ఏమి కావాలో అని అడిగేరోజులు ఏర్పాటయ్యాయనీ కాబట్టి గ్రామావసరాలకు పాడి పంటలకు, విద్యా, వైద్యాభివృద్ధి కలిగేందుకు మనం ఈ సమితులను ఏర్పాటుచేసుకున్నామనీ మంత్రి శ్రీ రంగారెడ్డి అన్నారు,

ఆంధ్ర ప్రదేశ్‌లో స్థానికాభివృద్ధి పథకాలలో కర్నూలు జిల్లాకు తృతీయ స్థానం లభించినదనీ యీ జిల్లా అప్పుడే 75 శాతి డబ్బు ఖర్చు పెట్టిందనీ కూడా ఆయన ప్రస్తావించారు.

ప్రారంభంలో శ్రీ సి. పి. తిమ్మారెడ్డి నివర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. తర్వాత "మద్రాసు సోదరీమణులు శశి, కల, మాలల నృత్యం జరిగింది. మంత్రివారికి బహుమతులను బహూకరించారు.

ఈపర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య సంజామల సహకార రూరల్ బ్యాంకి గోడౌను భవనాన్ని ప్రారంభించారు. బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ టి. యాగంటిరెడ్డి, పెండేకంటి సీతారామయ్య స్వాగతం తెల్పారు.

ముఖ్యమంత్రి బనగానపల్లి గ్రామాల్లో అంబరు చరఖా కేంద్రి విద్యాలయాన్ని హరిజనులను పరామర్శించి విషయాలను విపులముగా తెలుసుకొన్నారు.

తర్వాత తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కార్యకర్తల బాధ్యతలమ గురించి విశదీకరించారు.

"దేశంలో ఆర్థిక సమానత్వంకావాలంటే విజ్ఞానంతోపాటు విద్య అవసరమని" కోయిలకుంట్ల తాలూకా కొలిమిగుండ్లగ్రామంలో జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవము. భవన ప్రారంభోత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెల్పారు.

హైస్కూలు హెడ్‌మాస్టరువార్షిక నివేదికను సమర్పించారు.

తర్వాత ఆకుమల్ల గ్రామంలో శ్రీ నారాయణరెడ్డి ముఖ్యమంత్రికిసన్మాన పత్రాన్ని సమర్పించారు.

ముఖ్యమంత్రి గౌరవార్థమై శ్రీ కె. రామారెడ్డి సంజామల గ్రామములో గొప్పవిందుచేశారు. (మా.వి)

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 12		
ప్రారంభము	32	65
ముగింపు	32	58

రేపటి నుండి
పొన్నలూరి బ్రదర్స్
దైవబలం
తా॥ ఎన్. టి. రామారావు, జయశ్రీ, రేలంగి.
జగత్ టాకీస్
సైయీదాబాద్.
(Nima)

రేపటి నుండి
రాజశ్రీ ప్రొడక్షన్స్
శభాష్ రాముడు
ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రేలంగి.
నూర్ మహల్
అంబర్ పేట.
(Nima)

నల్లగొండ జిల్లాలో సేద్యపుబావులత్రవ్వకం

1960-61 సంవత్సరానికి రు. 1.12 లక్షల మంజూరి

నల్లగొండ, ఏప్రిల్ 12

బావుల త్రవ్వకానికి చిన్నతరహా నీటివనరుల కల్పనకు 1960-61లో నల్లగొండజిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం రు. 1.12 లక్షల మంజూరు చేసినది.

ఈ కాలంలో 150 తోట బావుల త్రవ్వకానికి పై మొత్తం నుండి సబ్సిడి ఇవ్వబడుతుంది. ఒక్కొక్క బావికి రు. 750 యివ్వబడుతుంది. వ్యవసాయోత్పత్తుల పెంచింపు సాధనకయి ప్రభుత్వం ఈ విధంగా తోడ్పాటు యిస్తున్నది.

శ్రీ ముప్పన రామారావు మున్సిపల్ అధ్యక్షుల చాంబర్ అధ్యక్షుడుగా ఎన్నిక

హైద్రాబాద్, ఏప్రిల్ 12

ఆంధ్ర మునిసిపల్ అధ్యక్షుల చాంబర్ అధ్యక్షుడుగా యీ సంవత్సరం పెద్దాపురం మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ముప్పన రామారావు ఎన్నుకోబడినారు. కార్యదర్శిగా తిరిగి శ్రీ కె. నరసింహారావు ఎన్నుకోబడినారు.

శ్రీ నరసింహారావు చాంబర్ వార్షిక నివేదికను సమర్పిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో రెండో పెద్దనగరమైనవిజయవాడమున్సిపాల్టీని కార్పొరేషన్ గారూపొందించాలన్నారు.

[మొదటిపేజి తరువాయి]

త్పదకానికి రు. 20 లక్షలకేటాయింపు జరిగింది. ఈసంవత్సరం సుమారు 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

రోడ్ల అభివృద్ధి

భద్రాచలంవద్ద గోదావరి నదిమీద రు. 57 లక్షల ఖర్చుతోనిర్మించే వంతెన పనియీసంవత్సరం ప్రారంభమవుతుంది రాష్ట్రంలో పంచదార ఫ్యాక్టరీలున్న ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి రు. 20 లక్షలు కేటాయించారు.

సహకార సేద్య సంఘాలు

ఈసంవత్సరం 10 సహకార సేద్య సంఘాలు ప్రారంభించబడుతవి సహకార రంగంలో, కొత్తగా 1000 సహకార సంఘాలు ఏర్పాటుచేయాలనీ. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు 10ఏర్పాటుచేయాలనీ, వ్యవసాయ పరపతి సంఘాలను పల్లెసీమలలోఅంతటా వ్యాపింపజేసి. గ్రామీణ కుటుంబాలలో 45 శాతంవరకు వాటి ప్రయోజనం పొందే అవకాశాలు కల్పించాలనీ నిశ్చయించబడింది. ఈయేడు కొత్తగా 14 ఉన్నత పాఠశాలలు తెరుస్తారు. నంద్యాలలోను గుంటూరులోను ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాలలు ప్రారంభించాలనీ మూడు జూనియర్ సాంకేతిక పాఠశాలలు ఏర్పాటుచేయాలని కూటా సంకల్పించబడింది."

కాశ్మీరు వివాదంలో నాసర్ మధ్యవర్తిత్వం

అయ్యూబ్‌ఖాన్ అంగీకారం

కరాచి, ఏప్రిల్ 12

పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ఐక్యఅరబ్ రిపబ్లికుఅధ్యక్షులు నాసర్ మూడుగంటలసేపు జరిపిన సంప్రదింపులలో కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చినదని ఈ వివాదంలో నాసర్ మధ్యవర్తిత్వాన్ని ఆయూబ్‌ఖాన్ ఆహ్వానించాడని తెలుస్తున్నది. ఈ ఉభయుల సంప్రదింపులగూర్చి ఎట్టి అధికారపూర్వక ప్రకటన వెలువడలేదు. అయూబ్‌ఖాన్ కాశ్మీరు సమస్యపట్ల నాసర్ కనపరుస్తున్న ఆసక్తికి మెచ్చుకొన్నాడని మధ్యవర్తిత్వాన్ని నెరప వలసినదిగా కోరాడని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రకటన

సర్వజనులకు తెలియజేయునది యేమనగా నంద్యాల రామయ్య, కాటారం పాండురంగం, కాటారం అంబరీష్, కాటారం ఖండేరావు గార్లు ఇల్లు నెం॥ 5675, సయ్యద్ అబ్దుల్లా స్ట్రీట్, రెజిమెంటల్ బజార్, సికింద్రాబాదులో యుండబడినది పి. జగన్ మోహన్‌కు విక్రయించుచున్నారు. గాన ఎవరికి యేఅభ్యంతరముయున్న వారం రోజులలో నా ఆఫీసుకు తెలుపవలయును. లేనిచో సేల్ డీడ్ రిజిస్ట్రీ చేయించబడును.

యస్. సీతారాంరావు
ఎడ్వకేటు, జాంబాగ్
B-10-444, హైదరాబాదు.

కెమెరా రు. 5/- మాత్రమే



మా కొత్త పథకముక్రింద అందమైన ఫోల్డింగ్ కెమెరా 10 సం॥ గ్యారంటీతగిలిగి రు. 5/- మాత్రమే పొందవచ్చును. పోస్టేజి అదనము ఈ పథకము మా మోహినీసెంటు ప్రచారమునకు ప్రవేశపెట్టబడినది.
AMERICAN CAMERA STORE
P. B. 97, [C- 20] Amritsar.

ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ డిపార్టుమెంట్
టెండరు నోటీసు

దిగువ సుదహరింపబడిన జైళ్ళకు "అంగీకరింపబడిన తేదీ లగాయతు 31-3-1961" వరకు కావలసిన సరుకులు సప్లయిచేయుటకు సీలువేయబడిన టెండర్లు సదరు జైళ్ళకు యెదురుగా వ్రాయబడిన తేదీలలోగా ఆయా జైళ్ళ సూపరింటెండెంటులచే అంగీకరింపబడును.

జైలు పేరు	టెండరు అంగీకరించుటకు ఆఖరు తేదీ	కావలసిన సరుకులు
1. సెంట్రల్ జైల్ విశాఖపట్టణం	29-4-60 (ఉదయం 11-30 వరకు)	వివిధ రకముల నూలు
2. సెంట్రల్ జైల్ రాజమండ్రి	2-5-60 (ఉదయం 11-30 వరకు)	
3. సెంట్రల్ జైల్ వరంగల్	4-5-60 (ఉదయం 11-30 వరకు)	ముడి సరుకులు ఇతర చిల్లర సామానులు

2. టెండరుఫారములు, మిగిలినవివరములు జైలు సూపరింటెండెంట్ల వద్దనుంచి పొందవచ్చును.

యస్. యం. హసన్,
జైళ్ళ జనరల్ ఇన్‌స్పెక్టర్ జనరల్.

ఆంధ్ర ప్రదేశ్ అంతటా దిగ్విజయముగా నడచుచున్న ఉత్తమ చిత్రము.

తా॥ గుమ్మడి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, హరనాథ్, గిరిజ, దేవిక, బి. ఎస్ సరోజ మీనాకుమారి, ఛాయాదేవి.

4 వ సంయుక్త వారము.
అశోక్ — హైద్రాబాదు. మనోహర్ — సికింద్రాబాదు.
ఆటలు: 6-00, మరియు 10-00 గం॥
మరియు లక్ష్మి - వరంగల్.
పూర్ణా విడుదల.

26 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్ వారి
శాంతినివాసం
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.
రిగల్ — హైద్రాబాదు. ప్రేమ్ — నల్గొండ. సుందర్ — ఖమ్మం. పూర్ణా — విశాఖపట్నం
ఆటలు: 6-00 మరియు 9-30.
(Nima)